



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 46 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 9 నవంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి



- ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు
- 48 మంది ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్
- ఫేక్ ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు
- ప్రతి ప్రజాప్రతినిధి వారానికోసారి 'ప్రజా వేదిక' నిర్వహించాలి
- కొత్తగా వచ్చిన వారి కన్నా పార్టీ సీనియర్లకే ప్రాధాన్యత ఇవ్వాలి
- పింఛన్లు, సంక్షేమ కార్యక్రమాల్లో నేతలు తప్పనిసరిగా పాల్గొనాలి
- ప్రతి ఒక్కరి పనితీరుపై తన వద్ద సమాచారం ఉందన్న ముఖ్యమంత్రి
- సంబంధిత ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు ఇవ్వాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశం
- ప్రజాప్రతినిధులు ప్రజలకు చేరువ కావడం తప్పనిసరి అని స్పష్టీకరణ

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం పార్టీ బ్యాక్ ఆఫీస్ విభాగాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులు నిర్వహించే కార్యక్రమాలపై సీఎం చర్చించారు. ప్రజా సమస్యలు, వివిధ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కృషి చేయాలని సూచించారు. ఈ క్రమంలోనే ప్రజావేదిక కార్యక్రమంలో కూడా పాల్గొనాలని ఆదేశాలు జారీ చేశారు సీఎం చంద్రబాబు. - మిగతా2లో



## మొంథా తుపాను దెబ్బకు అన్నదాత కుదేలు

- క్షేత్ర స్థాయిలో 15 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు
- కానీ 4.17 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట నష్టమని తేల్చిన ప్రభుత్వం
- 2,279 పశువులు, జీవాలు దుర్మరణం.. 155 పశువుల షెడ్లు నేలమట్టం
- బోట్లు, వలలకు అపార నష్టం జరిగితే స్వల్పంగా నిర్ధారణ.. ఆక్వా రంగంలో 50 వేల ఎకరాల్లో నష్టం అంటూ కేవలం 5 వేల ఎకరాలకే పరిమితం
- సుంకు రాలిపోయిన పంట పొలాలను పరిశీలించని బృందాలు
- తుపాను తుది అంచనాల నివేదిక తయారు చేసిన యంత్రాంగం
- రేపు కేంద్ర బృందం ముందు ఉంచేందుకు సిద్ధమైన ప్రభుత్వం

2లో

## పిల్లలకు వారు తుపాకులిస్తే.. మేం ల్యాప్‌టాప్ ఇస్తున్నాం



- వారి పిల్లలకు పదవులు ఇస్తూ మీ పిల్లల భవితను కాలరాస్తున్నారు
- విపక్షాలపై ప్రధాని ఫైర్.. విపక్షాలకు '65 వోల్టుల' షాకిచ్చారు
- బిహార్ తొలిదశ పోలింగ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ



## చెత్తకుప్పలో వీవీప్యాట్ స్లిప్పులు

- సమస్తీపూర్‌లో రోడ్డు పక్కన పడేసిన వీవీప్యాట్ స్లిప్పులు, కత్తిరించని కొన్ని స్లిప్పులు
- బిహార్‌లో తీవ్ర కలకలం
- అవి మాక్ పోల్ స్లిప్పులన్న అధికారులు

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్

- 19వ తేదీతో ముగియనున్న శీతాకాల సమావేశాలు
- 15 రోజులే నిర్వహించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

# మా వేగమే నిదర్శనం

- కుప్పంలో హిండాల్కో రూ. 586 కోట్ల పెట్టుబడి...
- కుప్పంలో రూ. 586 కోట్లతో హిండాల్కో అల్యూమినియం ప్లాంట్
- ఐఫోన్ విడిభాగాల తయారీ కోసం ఈ యూనిట్ ఏర్పాటు
- ఏపీ ప్రభుత్వ పాలసీలే పెట్టుబడికి కారణమన్న లోకేశ్
- ప్రత్యక్షంగా 613 మందికి ఉపాధి అవకాశాలు
- రాష్ట్ర పీఎల్ఐ స్కీమ్ కీలక పాత్ర పోషించిందన్న హిండాల్కో ఎండీ
- 2027 మార్చి నాటికి ఉత్పత్తి ప్రారంభమే లక్ష్యం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోంది. ప్రపంచ ప్రఖ్యాత ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన మెటల్స్ దిగ్గజం హిండాల్కో ఇండస్ట్రీస్, చిత్తూరు జిల్లా కుప్పంలో రూ. 586 కోట్ల భారీ పెట్టుబడితో అత్యాధునిక అల్యూమినియం ఎక్స్‌ట్రూజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాల్లోని స్పష్టత, పనుల అమలులో వేగమే ఈ పెట్టుబడికి కారణమని ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఏపీకి - మిగతా2లో



# తప్పంతా కొలికపూడిదే



- కఠిన చర్యలు తీసుకోవాలి.. పార్టీ లైన్ దాటి ప్రవర్తించారు
- ఒక్క ఆరోపణకూ ఆధారం ఇవ్వలేదు.. సస్పెన్షన్ లేదా అధికారాలు తీసేయాలి
- ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ వివాదంపై సీఎంకు క్రమశిక్షణ కమిటీ నివేదిక
- మాట్లాడి నిర్ణయం తీసుకుంటానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

టీడీపీ నేతలు.. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మధ్య తలెత్తిన వివాదంలో తప్పంతా కొలికపూడిదేనని పార్టీ క్రమశిక్షణ కమిటీ తేల్చింది. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసింది. ఈ మేరకు శనివారం సీఎం చంద్రబాబుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా - మిగతా2లో



## సులభతర న్యాయంతో సామాజిక న్యాయం

- న్యాయశాస్త్రం భాషను ప్రజలకు అర్థమయ్యేలా మార్చాలి
- పౌరులందరికీ న్యాయం సులభంగా అందాలి
- కోర్టు తీర్పులను, న్యాయ పత్రాలను స్థానిక భాషల్లో తీసుకురావాలి
- ప్రభుత్వ న్యాయ సహాయ వ్యవస్థతో లక్షలాది వివాదాలకు తెర
- జాతీయ సదస్సులో ప్రధాని మోదీ స్పష్టీకరణ

# ఎర్రచందనం.. తాకితే తాట తీస్తాం

- ఒక్క చెట్టు కూడా నరకడానికి వీల్లేదు
- శ్రీవారి గాయం నుంచి వచ్చిన చెట్లవి
- ఆ పవిత్ర వృక్షాలను నరికితే తీవ్ర పరిణామాలు
- ఆపరేషన్ కగార్ తరహాలో స్మగ్లర్ల భరతం పడతాం
- వారి ఆస్తులను స్వాధీనం చేసుకొనేలా చట్టం తెస్తాం
- కింగ్‌పిన్‌లు, స్మగ్లర్లకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరిక
- అటవీ శాఖ గోదాముల్లోని ఎర్రచందనం దుంగల పరిశీలన



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రపంచంలో శేషాచలం అడవులకే పరిమితమైన ఎర్రచందనం వృక్షాలను ఇకపై ఎవరూ తాకొద్దని, ఒక్క చెట్టూ నరకడానికి వీల్లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుపతి కలెక్టరేట్‌లో శనివారం సాయంత్రం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'శేషాచలం అడవుల్లోనే ఎర్రచందనం ఉండటానికి ఓ ఆధ్యాత్మిక కారణం ఉంది. శ్రీ వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిన చెట్టు ఇది. అత్యంత పవిత్రమైన వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఆపరేషన్ కగార్ తరహాలో ఎర్రచందనం స్మగ్లర్లు, కింగ్‌పిన్‌లతో పాటు చెట్లను నరికేవారి తాట తీస్తాం' అని పవన్ హెచ్చరించారు. తిరుపతి - మిగతా2లో

# ఎర్రచందనం.. తాకితే తాట తీస్తాం

-మొదటిపేజీ తరువాయి

గోదాములో 2.60 లక్షల ఎర్రచందనం దుంగల నిల్వలు ఉన్నాయని, రెండు దుంగలు కలిపి ఒక చెట్టుగా లెక్కించినా గత ఐదారేళ్లలో 1.30 లక్షల వృక్షాలు నరికివేతకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లర్ల నుంచి పట్టుబడిన ఈ కలప మార్కెట్ విలువ రూ.5వేల కోట్ల వరకు ఉంటుందని తెలిపారు. ఇక పట్టుబడని ఎర్రచందనం ఎంత పరిమాణంలో సరిహద్దులు దాటిందో అంతుబట్టడం లేదన్నారు. గడచిన ఐదారేళ్లలోనే రూ.8 వేల కోట్ల నుంచి రూ.10 వేల కోట్ల విలువైన ఎర్రచందనం అక్రమ రవాణా జరిగిందని, దీనికి గత ప్రభుత్వ యంత్రాంగం అలసత్వమే కారణమని ఆయన ఆరోపించారు. ఎర్రచందనం నరికినా, అక్రమంగా రవాణా చేసినా వారిపై కేసులు పెట్టడంతో సరిపెట్టుకోకుండా వారి ఆస్తులు కూడా స్వాధీనం చేసుకునేలా చట్టం తీసుకొస్తామని హెచ్చరించారు. ఇతర దేశాల్లో పట్టుబడే ఎర్ర దుంగల్ని మన దేశానికి అప్పగించేలా కేంద్రం విధానం తీసుకొచ్చిందని, అయితే ఇతర రాష్ట్రాల్లో పట్టుబడే ఎర్రచందనం మాత్రం ఏపీకి రావడం లేదని పవన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రాష్ట్రంలో ఎర్రచందనం పట్టుబడినా దాన్ని ఏపీకి అప్పగించేలా అన్ని రాష్ట్రాలతో ఒప్పందం చేసుకోవాలన్నారు.

**నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించాం**

ఎర్రచందనం స్మగ్లింగ్‌కు సంబంధించి తెర వెనుక కీలకపాత్ర పోషిస్తున్న నలుగురు కింగ్ పిన్‌లను గుర్తించామని పవన్ వెల్లడించారు. వారిని పట్టుకునే విషయమై కసరత్తు నడుస్తోందని తెలిపారు. స్మగ్లర్ల తరఫున చెట్లు నరికే పని చేపట్టవద్దంటూ స్థానికులను కోరారు. ఇతర రాష్ట్రాల కూలీలకు కూడా అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఎర్రచందనం స్మగ్లింగ్ స్వచ్ఛందంగా ఆపేయాలని లేకుంటే చెట్టు కొట్టాలంటేనే



భయపడేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆపరేషన్ కగార్ తరహాలో కార్యాచరణ చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని, 6 నుంచి 9 నెలల్లో ఆపరేషన్ ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

**డిప్యూటీ సీఎం సుడిగాలి పర్యటన**

తిరుపతి పరిసరాల్లో పవన్ శనివారం సుడిగాలి పర్యటన చేపట్టారు. ఉదయం 9.30 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి వచ్చారు. అక్కడి నుంచి రేణిగుంట మండలం మామండూరు చేరుకుని అటవీ ప్రాంతంలోని ఎకో టూరిజం పార్కును సందర్శించారు. జలపాతం నుంచి వెళ్లే వాగు వెంబడి కొంతదూరం నడిచారు. కొంతసేపు వాగులో దిగి ప్రకృతి ఒడిలో సేద దీరారు. అడవిలో పలు చెట్ల పేర్లు, ప్రత్యేకతలను అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాచ్‌టవర్ ఎక్కి శేషాచలం అడవులను పరిశీలించారు. తిరుపతి మంగళంలో అటవీశాఖ నిర్వహిస్తున్న 8గోదాముల్లో నిల్వ ఉంచిన ఎర్రచందనం దుంగలను ఆయన పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ చేరుకుని తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు, ప్రకాశం, నంధ్యాల జిల్లాల డీఎఫవోలు, ఎస్పీలు, ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్‌ఫోర్స్ అధికారులతో సమావేశమయ్యారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను పూర్తిగా అరికట్టే విషయమై తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు.

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రజాప్రతినిధులు వారంలో ఒక రోజు ఖచ్చితంగా ప్రజావేదిక కార్యక్రమం ద్వారా అర్జీలు స్వీకరించాలని ఆజ్ఞాపించారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయిలో, అక్కడా పరిష్కారం కానివి రాష్ట్రస్థాయిలో పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులు తీసుకోవడంతో పాటు తమకు వచ్చిన అర్జీలు పరిష్కారమయ్యే వరకు పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. అదే విధంగా ప్రతి ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో పింఛన్ల పంపిణీ' కార్యక్రమంలో పాల్గొనాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

**ఫేక్ ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలి**

వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ కార్యాలయ విభాగాలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం, మొంథా తుపాను సహాయక చర్యలపై వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. పేదలకు మెరుగైన వైద్యం, విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, దానిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తుపాను సమయంలో ప్రభుత్వం బాధితులకు అండగా నిలిస్తే, జగన్ విషం చిమ్ముతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రజా సేవలో నిబద్ధతతో వ్యవహరించాలని నేతలకు హితవు పలికారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి వారంలో ఒక రోజు కచ్చితంగా 'ప్రజా వేదిక' కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించాలని ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో పరిష్కరించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తుచేశారు. ఇటీవల ఎమ్మెల్యేలు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ సీనియర్లను పక్కనపెట్టి, వైసీపీ నుంచి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని చంద్రబాబు హెచ్చరించారు. ఇది సరైన పద్ధతి కాదని, పార్టీ కోసం మొదటి నుంచి పనిచేస్తున్న వారిని కలుపుకొనిపోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరి పనితీరుపై తన వద్ద పూర్తి సమాచారం ఉందని, ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని తెలిపారు. 'పేదల సేవలో' కార్యక్రమంతో పాటు పింఛన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి సంక్షేమ కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుని పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులు, ట్రస్ట్ బోర్డు కమిటీలను వెంటనే భర్తీ చేయాలని ఆదేశించారు.

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేలపై ఆగ్రహం**

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ వంటి కీలక కార్యక్రమాలకు హాజరుకాని 48 మంది ఎమ్మెల్యేల తీరుపై ఆయన సీరియస్‌గా స్పందించారు. ఈ విషయంలో ఏమాత్రం ఉపేక్షించవద్దని, సంబంధిత ఎమ్మెల్యేలందరికీ తక్షణమే నోటీసులు జారీ చేయాలని పార్టీ కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలతో మమేకమవుతూ, ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొన్నప్పుడే ప్రభుత్వ ఉద్దేశాలు నెరవేరతాయని, పాలనా వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులే ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండటం సరికాదని హితవు పలికారు. ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరాలంటే ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వారి నిర్లక్ష్యం వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని సీఎం పేర్కొన్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో, ప్రభుత్వ కార్యక్రమాలకు గైర్హాజరైన 48 మంది ఎమ్మెల్యేలకు పార్టీ కార్యాలయ సిబ్బంది త్వరలోనే నోటీసులు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**సీఎం చంద్రబాబుతో క్రమశిక్షణ కమిటీ భేటీ..**

టీడీపీ తిరువూరు నేతల మధ్య నెలకొన్న వివాదంపై రూపొందించిన నివేదికను సీఎం చంద్రబాబుకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ అందచేసింది. ఈ క్రమంలో పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో క్రమశిక్షణ కమిటీ భేటీ అయింది. సీఎంతో కొనకళ్ల నారాయణ, వర్ల రామయ్య, పంచుమర్తి అనురాధ తదితరులు సమావేశమయ్యారు. తిరువూరులో ఎమ్మెల్యే కొలిపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్నీ)ల మధ్య నెలకొన్న వివాదాలపై నివేదిక రూపొందించింది క్రమశిక్షణ కమిటీ. ఇటీవల ఇద్దరు నేతల నుంచి వివరణ తీసుకుంది కమిటీ. నేతలు ఇచ్చిన వివరణతో పాటు స్థానిక పరిస్థితులపై నివేదిక రూపొందించి అధినేత చంద్రబాబుకు అందచేసింది క్రమశిక్షణ కమిటీ. ఈ నేపథ్యంలో నివేదికను అధ్యయనం చేసి నిర్ణయం తీసుకోనున్నారు

## తప్పంతా కొలికపూడిదే

-మొదటిపేజీ తరువాయి

శ్రీనివాసరావు నేతృత్వంలోని కమిటీ సభ్యులు వర్ల రామయ్య, పంచుమర్తి అనురాధ, ఎంఏ షరీఫ్, కొనకళ్ల నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డిలు విచారణ నివేదిక ను అందించారు. కొలికిపూడి శ్రీనివాస్ వ్యవహార్‌శైలి తొలి నుంచీ పార్టీ సిద్ధాంతాలకు భిన్నంగా ఉందని, తప్పటడుగు వేసిన ప్రతిసారీ క్రమశిక్షణ కమిటీ పిలిచి వివరణ తీసుకుంటూనే ఉన్నా ఆయన తన శైలిని మార్చుకోలేదని కమిటీ తన నివేదికలో పేర్కొంది. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి 16 నెలల కాలంలో మూడుసార్లు కొలికపూడి క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారని, ప్రతిసారీ తప్పయిందని ఒప్పుకోవడం.. మరోసారి పునరావృతం కాకుండా చూసుకుంటానని చెప్పడం ఆయనకు రివాజుగా మారిందని పే ర్కొంది. ఏకంగా పార్టీ ఎంపీపైనే డబ్బు లు తీసుకుని టికెట్ ఇచ్చారని బహిరంగ ఆరోపణలు చేయడం క్షమార్హం కాదని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. తాను చేసిన ఆరోపణలకు రు జువులు ఉన్నాయంటూ క్రమశిక్షణ కమిటీ ఎదుట చెప్పిన కొలికపూడి ఒక్క ఆధారాన్ని కూడా చూపించలేద ని తెలిపారు. టీవీ చానళ్లలో వచ్చిన తన కార్యక్రమాలను పెన్ డ్రైవ్‌లో వేసి దాన్నే ఆధారంగా పరిగణించాలని కోరారని నివేదికలో పేర్కొన్నారు. కొలికపూడి తీరు బాధ్యతారాహిత్యంగా ఉందని, కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అధిష్ఠానం వారించినా.. 'నా నియోజకవర్గంలో ఎంపీకి ఏం పని?.' అని క్రమశిక్షణ కమిటీ సభ్యుల ఎదుట కొలికపూడి తన వాదన వినిపించారని, ఎంపీ తన నియోజకవర్గంలో జోక్యం చేసుకోకుండా చూడాల ని కూడా కోరారని నివేదికలో పేర్కొన్నారు. అయితే, ఈ వాదన సరికాదన్న కమిటీ.. ఎంపీగా తన పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గా ల్లో కేశినేని పర్యటించకుండా అడ్డుకోవడం సమంజసం కాదని తెలిపింది. అయినా తిరువూరు పర్యటన సమయంలో చిన్ని ముందుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాకు సమాచారం అం దించి, ఆయన అనుమతితోనే పర్యటించారని పేర్కొంది. అక్టోబరు 19న కొలికపూడి మాట్లాడుతూ.. "ఎంపీ చిన్ని కార్యాలయంలో కొంత మందితోపాటు తిరువూరు పరిశీలకులు కూడా డబ్బు లు తీసుకుని పదవులు ఇస్తున్నారు." అని ఆరోపించారని నివేదికలో పేర్కొ న్నారు. అప్పట్లో తప్పయిందన్న కొలికిపూడి.. తన తీరును మాత్రం మార్చుకోలేదని నివేదికలో వివరించారు. కాగా, తాను ఎమ్మెల్యే కొలికపూడి, ఎంపీ చిన్నిని పిలిచి మాట్లాడతానని చంద్ర బాబు కమిటీకి తెలిపారు

## మా వేగమే నిదర్శనం

-మొదటిపేజీ తరువాయి



వస్తున్న ప్రధాన పెట్టుబడుల గురించి వివరిస్తూ లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. "ఆదిత్య బిర్లా గ్రూప్ నుంచి గ్లోబల్ మెటల్స్ లీడర్ అయిన హిండాల్కోకు ఆంధ్రప్రదేశ్ గర్వంగా స్వాగతం పలుకుతోంది. కుప్పంలో రూ. 586 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా 613 మందికి, పరోక్షంగా మరెందరికో ఉపాధి లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ యూనిట్‌లో ఐఫోన్ ఛాసిస్ (బాడీ) కోసం అవసరమైన అత్యున్నత నాణ్యత కలిగిన అల్యూమినియంను తయారు చేస్తారని, తద్వారా యాపిల్ గ్లోబల్ సప్లై చైన్‌లో ఆంధ్రప్రదేశ్ ఒక ముఖ్యమైన భాగంగా మారుతుందని లోకేశ్ వివరించారు. 2027 మార్చి నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2025–30 ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ విజయానికి హిండాల్కో పెట్టుబడే నిదర్శనమని లోకేశ్ అన్నారు. "హిండాల్కో ఏపీని ఎంచుకోవడానికి ప్రధాన కారణాలు మా ముందుచూపుతో కూడిన విధానాలు, బెంగళూరుకు 120 కిలోమీటర్లు, చెన్నైకి 200 కిలోమీటర్ల దూరంలో కుప్పం వ్యూహాత్మకంగా ఉండటం, పునరుత్పాదక ఇంధన వనరులు అందుబాటులో ఉండటం" అని ఆయన పేర్కొన్నారు. ఈ పెట్టుబడితో కుప్పం ప్రాంతం స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ తయారీకి నమ్మకమైన ప్రత్యామ్నాయ కేంద్రంగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**మాకు ప్రజలు ముఖ్యం.. అందుకే ఏపీని ఎంచుకున్నాం: హిండాల్కో ఎండీ**

ఈ సందర్భంగా హిండాల్కో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ సతీశ్ పాయ్ మాట్లాడిన ఒక వీడియోను కూడా లోకేశ్ తన పోస్ట్‌కు జతచేశారు. ఏపీని ఎంచుకోవడానికి గల కారణాలను పాయ్ అందులో వివరించారు. "దక్షిణ భారతదేశంలోని ఎలక్ట్రానిక్ హబ్‌కు సమీపంలో కుప్పం వ్యూహాత్మకంగా ఉంది. ఇక్కడ లాజిస్టిక్స్, నైపుణ్యం గల కార్మికులు, స్థానిక, రాష్ట్ర పరిపాలన నుంచి లభిస్తున్న మద్దతు మా నిర్ణయంలో కీలక పాత్ర పోషించాయి" అని అన్నారు. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (స్టేట్ పీఎల్ఐ స్కీమ్) తమ పెట్టుబడి నిర్ణయంలో అత్యంత కీలకమైన అంశమని ఆయన నొక్కిచెప్పారు. పునరుత్పాదక ఇంధనం, జీరో వేస్ట్ విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం తమ పర్యావరణ లక్ష్యాలకు సరిగ్గా సరిపోయిందని అన్నారు. "మాకు ప్రజలు ముఖ్యం. పరిశ్రమలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, పనుల అమలులో వారి వేగం ఎంతో మార్పును తెస్తున్నాయి. అందుకే ఈ రోజు ఏపీ పారిశ్రామిక పెట్టుబడులకు అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారింది" అని సతీశ్ పాయ్ ప్రశంసించారు. త్వరలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు–2025కు ముందు ఈ ప్రకటన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన పారిశ్రామిక విధానాలను, అవకాశాలను ప్రదర్శించనుంది. హిండాల్కో ప్లాంట్ ఏర్పాటుతో కుప్పం ప్రాంతంలో అనుబంధ పరిశ్రమలు, స్థానిక సరఫరాదారులకు అవకాశాలు పెరగడంతో పాటు, నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి మార్గాలు విస్తృతం కానున్నాయి.

# మోంథా తుపాను దెబ్బకు అన్నదాత కుదేలు

అమరావతి

అంతా అనుకున్నట్టుగానే చేశారు. ప్రభుత్వం రైతుల గోడు పట్టించుకోలేదు. క్షేత్ర స్థాయిలో పరిశీలన జరపలేదు. నిబంధనలను పక్కన పెట్టి పుట్టెడు కష్టాల్లో ఉన్న అన్నదాతలను ఉదారంగా ఆదుకోవల్సిన ప్రభుత్వం వారి నోట్లో మట్టికొట్టేందుకు ఎన్యుమరేషన్ (పంట నష్టం మదింపు)ను మమ అనిపించింది. రైతులను ఆదుకునేందుకు పారదర్శకంగా ఎన్యుమరేషన్ చేయాలని యంత్రాంగం ఎంతగా శ్రమించినా, పచ్చ నేతల కనుసన్నల్లోనే తుది జాబితాలు తయారు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. మోంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన పంటలను, రైతులను గుర్తించేందుకు చేపట్టిన ఎన్యుమరేషన్ ప్రక్రియ అస్తవ్యస్తంగా సాగింది. గత నెల 31వ తేదీ సాయంత్రంలోగా తుది జాబితాలు తయారు చేయాలని ఆదేశిస్తూ ఒక్క రోజు ముందు అంటే 30వ తేదీన సర్క్యులర్ జారీ చేసిన విషయం తెలిసిందే. తుది అంచనాల తయారీకి కేవలం 24 గంటలు మాత్రమే గడువు ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. గడువు పెంచాలని రైతులు, రైతు సంఘాల నుంచి డిమాండ్లు వెల్లువెత్తాయి. అయినప్పటికీ ప్రభుత్వం గడువు పెంచుతున్నట్టు ఎలాంటి ప్రకటన చేయలేదు. పైగా గతంలో ఎన్నడూ లేని విధంగా పంట నష్టం అంచనాల పరిశీలన, సామాజిక తనిఖీలు, విజ్ఞప్తుల స్వీకరణ, పరిష్కారం, ఉన్నతాధికారుల సూపర్ చెకింగ్, పునః పరిశీలన, తుది జాబితాల తయారీ అంతా సమాంతరంగా జరిగిపోతుందంటూ బిల్డప్ ఇచ్చారు. దీంతో తుది అంచనాల తయారీపై పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ జాబితాలన్నీ ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లోనే, స్థానిక టీడీపీ నేతల సిఫార్సుల మేరకు తయారవుతున్నాయన్న విమర్శలు విన్పించాయి. అయినా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు.

**అంచనాలు కుదించి..**

మోంథా తుపాను ప్రభావం 24 జిల్లాల్లో 15 లక్షల ఎకరాలకు పైగా సాగైన పంటలపై తీవ్రంగా ఉంటుందని తొలుత ప్రభుత్వమే అధికారికంగా అంచనా వేసింది. అయితే తుపాను ఆగిపోయిన మర్నాడు నష్ట తీవ్రతను తగ్గించేందుకు తొలుత 4.40 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు ముంపునకు గురైనట్లు ప్రకటించింది. ఆ తర్వాత ఆ సంఖ్య 3.45 లక్షల ఎకరాలే అంటూ చెప్పుకొచ్చింది. తీవ్ర విమర్శలు రావడంతో చివరకు తుది అంచనాలు కొలిక్కి వచ్చే సమయానికి 4.17 లక్షల ఎకరాలుగా నిర్ధారించింది. దాంట్లో 4.11 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, 16 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్టు లెక్క తేల్చారు. క్షేత్ర స్థాయిలో వాస్తవంగా ఆరు నుంచి 8 లక్షల ఎకరాల్లో వరి పంటకు అపార నష్టం వాటిల్లగా, తుది అంచనాల్లో మాత్రం కేవలం 3.25 లక్షల ఎకరాల్లోనే వరి పంట దెబ్బ తిన్నట్టుగా నిర్ధారించింది. దాదాపు 50 వేల ఎకరాల్లో అరటి పంట నేలమట్టమైనట్టు తెలుస్తుండగా, ప్రభుత్వం మాత్రం కేవలం 9,700 ఎకరాల్లోనే నష్టం వాటిల్లినట్టు తేల్చింది. పత్తి, వేరుశనగ, మొక్కజొన్న, మినుము, సజ్జ, కందితో సహా ఇతర పంటల నష్టాన్ని కేవలం 90 వేల ఎకరాలకు పరిమితం చేసింది. ప్రధానంగా ఐదారు లక్షల ఎకరాల్లో వరి పంట నేలకొరిగి పూర్తిగా దెబ్బతినగా, మరో రెండు లక్షల ఎకరాల వరకు పంట నిలబడినప్పటికీ సుంకు (పుప్పొడి) విరిగి ఫలదీకరణ చెందక తాలు గింజలు ఏర్పడే పరిస్థితి నెలకొంది. ఈ ప్రభావంతో ఎకరాకు 20%–%25 బస్తాలకు మించి దిగుబడి రాని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పెద్దల మౌఖిక ఆదేశాల మేరకు ర్యాండమ్ చెక్ చేస్తూ మండలానికి ఒకటి రెండు గ్రామాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి అధికారులు ఎన్యుమరేషన్‌ను మమ అనిపించారు. సుంకు విరిగిపోవడం వల్ల దెబ్బతిన్న పంట పొలాల వైపు కన్నెత్తి చూడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమకు చెందిన పంటలకు సంబంధించి పెట్టుబడి రాయితీగా రూ.875 కోట్లు ఇవ్వాల్సి వస్తుందని లెక్క తేల్చారు.


**చనిపోయింది 2,279 పశువులు,జీవాలేనట!**

మోంథా తుపాను వల్ల క్షేత్ర స్థాయిలో వాస్తవంగా ఐదారు వేల జీవాలు మృత్యువాత పడినట్టుగా రైతులు చెబుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అయితే అధికారులు మాత్రం 94 ఆవులు, గేదెలు, 393 మేకలు, గొర్రెలు, 17 ఎద్దులు, దున్నలు, 82 దూడలు, 1,693 కోళ్లు మృత్యువాత పడినట్టుగా ప్రకటించారు. 155 పశువుల షెడ్లు నేల కూలినట్టుగా నిర్ధారించారు. తొలుత వీటికి రూ.5 కోట్ల నష్టం వాటిల్లినట్టు అంచనా వేయగా, చివరికి రూ.1.05 కోట్లకు పరిమితం చేశారు.

ఆక్వా రంగానికి తొలుత రూ.514 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టుగా ప్రకటించిన ప్రభుత్వం, తుది అంచనాలకొచ్చేసరికి కేవలం 33.23 కోట్లకు పరిమితం చేయడం పట్ల ఆక్వా రైతులు మండిపడుతున్నారు. తొలుత 50 వేల ఎకరాలకు పైగా దెబ్బతిన్నట్టుగా చెప్పుకొచ్చిన ప్రభుత్వం చివరికి 5 వేల ఎకరాలకు పరిమితం చేసింది. తొలుత 10 వేల మంది ఆక్వా రైతులకు నష్టం వాటిల్లినట్టు చెప్పగా, చివరికి 2,541 మంది రైతులకు చెందిన ఆక్వా చెరువుల్లో ఇసుక మేటలు వేయడం, పూర్తిగా దెబ్బతిన్నట్టు నిర్ధారించారు. మత్స్యశాఖకు సంబంధించి 9 మోటరైజ్డ్ బోట్లు పూర్తిగా, మరో 304 బోట్లు పాక్షికంగా, 41 నాన్ మోటరైజ్డ్ బోట్లు, సంప్రదాయ బోట్లు మరో 18 పూర్తిగా దెబ్బ తిన్నాయని, అలాగే 121 వలలు పూర్తిగా, మరో 241 వలలు పాక్షికంగా దెబ్బతిన్నాయని నిర్ధారించారు. తుపాను వల్ల దాదాపు 20 రోజులుగా వేట లేక పస్తులతో గడిపిన మత్స్యకారులను ఉదారంగా ఆదుకోవాల్సింది పోయి, వారికి బోట్లు, వలలకు కేవలం రూ.1.06 కోట్ల నష్టం వాటిల్లినట్టు లెక్కతేల్చారు. ఇలా అన్ని విధాలుగా కోతలు వేస్తూ తుది అంచనాలను కుదించేశారు. సోమ, మంగళవారాల్లో రాష్ట్ర పర్యటనకు వస్తున్న కేంద్ర బృందం ముందు ఈ నివేదికలు ఉంచేందుకు సన్నద్ధం చేస్తున్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...


కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం, 09 నవంబర్ 2025


www.viswamvoice.com

## శతాబ్ధి భవానాన్ని ప్రారంభించిన మంత్రి అచ్చేన్న

**వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో అవినీతి కి తావులేకుండా కంప్యూటరీకరణ**

**నష్ట పోయిన రైతులకు హెక్టార్‌కు రూ. 25000 ఆర్థిక సహాయం - రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖామంత్రి అచ్చెన్నాయుడు**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో( పి.సి.సి.ఎస్) అవినీతి కి తావులేకుండా పూర్తి కంప్యూటరికరణ జరిగించినట్లు రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ, డైరీ డెవలప్మెంట్, మత్స్యశాఖ మంత్రి కె.అచ్చెన్న నాయుడు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, కూర్మాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ వివిపి చౌదరి (కూర్మాపురం అబ్బు) ఆధ్వర్యంలో వట్టికూటి శేషమ్మ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి చెందిన శతాబ్ది భవానాన్ని మంత్రి అచ్చెన్న శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సహకార పరపతి సంఘాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం అవసరమని, తీసుకున్న వ్యవసాయ రుణాలు నూటికి నూరు శాతం తిరిగి చెల్లించిన కూర్మాపురం రైతులకు ఆర్థిక నిబద్ధత వి.వి.వి చౌదరి నేర్పించారన్నారు. ఇన్ని సంవత్సరాలు ఒకే కుటుంబ సామర్థ్యంలో సొసైటీ కొనసాగడం అభినందించదగ్గ విషయం అన్నారు. తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తమ ప్రాంతాలలోని డిసిసి బ్యాంకులలో అధిక మొత్తంలో కుంభకోణాలు జరిగాయని వెంటనే వాటిపై చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు తనను కోరడం జరిగిందన్నారు. కష్టతరమైనప్పటికీ లోన్లు తీసుకున్న వ్యక్తుల వివరాలను కంప్యూటరైజ్ చేయడం అవకతవకలు జరగడానికి అవకాశం లేకుండా వ్యవహరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని, తమ ప్రభుత్వం రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేసి 48 గంటల వ్యవధిలోనే రైతులు ఖాతాలలో సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు. తుఫాను తీవ్రత వలన పంట నష్టపోయిన రైతులకు గత ప్రభుత్వం 17,000 అందించగా, తమ ప్రభుత్వం హెక్టార్ కు 25,000 అందిస్తుందన్నారు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆవేదనకరమైనప్పటికీ ముఖ్యమంత్రి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర జలవనరుల సంఘం అధ్యక్షులు వేగుళ్ల లీలా కృష్ణ, డిసిసిబి అధ్యక్షులు రామస్వామి, పిసిఎమ్ఎస్ అధ్యక్షులు రామస్వామి, సొసైటీ అధ్యక్షులు సూర్యకుమారి, మండపేట నియోజకవర్గ ఓటమి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాజులూరు మండలం కాకినాడ జిల్లాలోనే కొనసాగుతుంది

**జేఏసీ నాయకులకు మంత్రి సుభాష్ హామీ**



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాజులూరు మండలాన్ని కాకినాడ జిల్లా లోనే కొనసాగించాలని కోరుతూ కాజులూరు మండల జేఏసీ నాయకులు సీహెచ్ వివి సత్యనారాయణ(బాబీ) ఆధ్వర్యంలోని పలువురు నాయకులు శనివారం సాయంత్రం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు సుభాష్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. దాంతో పాటు మండలానికి చెందిన 26 గ్రామ పంచాయతీల తీర్మానం కాపీలను, గతంలో మండల గ్రామాల నుండి సేకరించిన సంతకాల కాపీలను మంత్రి సుభాష్‌కు అందజేశారు. గతంలో జిల్లాల పునర్విభజనలో భాగంగా ఎన్నో పోరాటాల ఫలితంగా కాజులూరు మండలాన్ని కాకినాడ జిల్లాలో చేర్చడం జరిగిందని. ఇప్పుడు మళ్లీ అదే మండలాన్ని తిరిగి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చేర్చే అవకాశం ఉందన్న వార్తల కారణంగా కాజులూరు మండల ప్రజలు అయోమయానికి గురౌతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. కోనసీమ జిల్లాలో కాజులూరు మండలాన్ని చేరిస్తే కాజులూరు మండల గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోతామని మంత్రి సుభాష్‌కు వివరించారు. ఈ మేరకు మంత్రి సుభాష్ స్పందిస్తూ కాజులూరు మండలాన్ని ఏ జిల్లాలో ఉంచాలి అనే అంశంపై ప్రభుత్వం తమ అభిప్రాయం కోరిందని ఐతే కాజులూరు మండల ప్రజలందరి ఆకాంక్ష మేరకు కాజులూరు మండలాన్ని కాకినాడ జిల్లాలోనే కొనసాగించాలనే అభిప్రాయాన్ని ప్రభుత్వానికి పంపుతున్నామని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. కొందరు అవగాహన లేని వ్యక్తులు చేసే నిరాధార వ్యాఖ్యల్ని ఆధారంగా చేసుకుని కాజులూరు మండలాన్ని కోనసీమలో కలిపే అంశంపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని మంత్రి సూచించారు. మంత్రి హామీతో కాజులూరు మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నారాయణమూర్తి డిసి వేపకాయల నారాయణమూర్తి, డీసీ పేపకాయల బాబ్జి, మాజీ సర్పంచ్ వసుం వీరబ్రహ్మం, మండల పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు సూరిబాబు, మండల టిడిపి ఉపాధ్యక్షులు మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ(పెద్ద), మండల టీడీపీ మాజీ అధ్యక్షులు కురుపూడి కొండ, బీసీ నాయకులు చీకట్ల సూరిబాబు, గుబ్బల నాగేంద్ర కుమార్, మండల టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొక్కా రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వాడపల్లి, వడ్డాది ధరణి, చందాల త్రిమూర్తులు, చందాల వీరబాబు, యరకం నాగేశ్వరావు, చందాల రాంబాబు, బొక్కా రాజు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయం 150 వసంతాల వేడుకలు

**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహణ**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత జాతీయ గీతం 'వందేమాతరం' రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో అదనపు ఎస్పీ ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ భావాన్ని ప్రతిబింబిస్తూ కార్యాలయం ఆవరణలో ఉన్న భారతమాత చిత్రపటానికి అదనపు ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, అదనపు ఎస్పీ ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్, పోలీస్ కార్యాలయంలోని అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా వందేమాతర గేయాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో అశేష ప్రజానీకానికి వందేమాతరం గేయం గొప్ప స్ఫూర్తిని, ప్రేరణను ఇచ్చిందని, దీనిని రచించిన బంకిం చంద్ర చటర్జీని స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ గేయం దేశభక్తిని, జాతీయ ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏ ఆర్ డి ఎస్ పి సుబ్బరాజు, ఎస్ బి సీఐ పుల్లారావు, డిసిఆర్ బి సీఐ మురళి కృష్ణ , ఏఆర్ఆర్ఐలు బ్రహ్మానందం, కోటేశ్వర రావు, కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**విద్యార్థుల్లో పాఠ్యాంశాలు స్థిరంగా నిలిచేందుకు**

## స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**నారాయణ విద్యాసంస్థల ఏజీఎం అలిషా**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆర్యాపురం ఏబి నాగేశ్వరావు రోడ్డులో ఉన్న నారాయణ విద్యాసంస్థలో జరిగిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఏజీఎం అలీషా ప్రారంభించారు. ముఖ్య అతిధులుగా ఆర్అండ్డి హెడ్స్ సుస్మితరాజ్, మోహిని,జోనల్ కోఆర్డినేటర్స్ హరిత, మాధురి హాజరవ్వగా కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యం సృజనాత్మకతను వెలుగులోకి తీసుకురా వచ్చని విద్యాసంస్థల అధినేత పొంగూరు నారాయణ,రమా మేడం తెలిపారు.పిల్లల్లో ప్రతిభను, అభ్యాసించిన పాఠ్యాంశాలను వారు జూమ్ లైవ్ లో వీక్షించారు.దీని ద్వారా పిల్లల్లో బోధన ప్రాముఖ్యత, బోధన వివరణ పిల్లలకు స్థిరంగా నిలిచి ఉంటుందని రాజమండ్రి ఏజీఎం అలీషా తెలిపారు. ఇందులో ఫస్ట్ అండ్ సెకండ్ క్లాస్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొని వారి పిల్లల ఉన్నతిని స్వయంగా వీక్షించారు.ఈ కార్యక్రమాన్ని నారాయణ స్కూల్ హెడ్, బోధనా, బోధనేతర సిబ్బంది విజయవంతంచేశారు.

## ఏదే మైనా 'అయ్యన్న' అంతే.. ఉన్నది ఉన్నట్టు చెప్పేశారు!



అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు.. మనసులో ఏమీ దాచుకోరు. ఉన్నది ఉన్నట్టు కక్కేస్తారు. నిర్మొహ మాటంగా మాట్లాడేస్తారు. ఇది రాజకీయాల్లో ఒక్కొక్క సారి వివాదాలకు కూడా దారి తీసింది. నిజానికి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అయ్యన్న చేసిన కొన్ని వ్యాఖ్యల కారణంగానే.. జోగి రమేశ్.. అప్పటి చంద్రబాబు నివాసంపైకి దాడి చేసేందుకు వెళ్లారన్న వాదన ఉంది. అయినా.. అయ్యన్న మాత్రం మనసులో ఏమీ దాచుకునేందుకు ప్రయత్నించడంలేదు. తాజాగా కూడా.. కీలక విషయంపై ఆయన దాచుకోకుండా మొహమాటం లేకుండా వెల్లడించేశారు. ఇది టీడీపీ నాయకులకు ఇబ్బంది కలిగించే విషయమే అయినా.. ఆయన "ఉన్నదే మాట్లాడుకుందాం అండీ" అంటూ.. చెప్పుకొచ్చారు. ప్రస్తుతం వైసీపీ కి 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో ఏ ఒక్కరూ సభకు వెళ్లడం లేదు. ఈ విషయం చర్చకు వచ్చిన విషయం తెలిసిందే. సభకు రాకుండా వేతనాలు తీసుకుంటున్నారని కూడా టీడీపీ నాయకులు విమర్శిస్తున్నారు. అయితే.. తాజాగా ఈ విషయాన్నే ప్రస్తావించిన అయ్యన్న.. జగన్ కు మార్కులు వేశారు. "జగన్ సభకు రావట్లేదు.. జీతం కూడా తీసుకోవట్లేదు. ఈ విషయం ఎందుకు దాచాలి. ఉన్నది ఉన్నట్టుగానే మాట్లాడు దాం అండీ" అన్నారు. మిగిలిన 10 మంది మాత్రం జీతాలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ వ్యాఖ్యలు టీడీపీ నాయకులకు ఇబ్బందిగా మారాయి. ఇప్పటి వరకు జగన్ కూడా సభకు రాకుండా వేతనాలు తీసుకుంటున్నారని.. కొందరు మంత్రులు ఆరోపిస్తున్నారు. తాజాగా అయ్యన్న నిర్మొహమాటంగా చెప్పేసరికి విషయం తెలిసింది. ఇక, జీతం తీసుకుంటూ.. సభకు రాని వారిపై చర్యలు తీసుకునేలా చర్చిస్తామని అయ్యన్న చెప్పారు. దీనిపై పార్లమెంటు స్పీకర్‌కు కూడా లేఖ రాస్తామన్నారు. సభలోనూ ఈ విషయాన్ని చర్చకు పెడతామన్నారు. వారికి జీతాలు ఎందుకు ఇవ్వా లని ప్రశ్నించారు. అయితే.. పార్లమెంటుకు కానీ.. అసెంబ్లీలు, మండలి కి కానీ.. రాని సభ్యులకు వేతనాలు ఇవ్వరాదన్న ప్రొవిజన్ ఎక్కడా లేకపోవడమే.. ఇప్పుడు అసలు సమస్య. దీనికి పరిష్కారం కనుగొనాలన్నదే స్పీకర్ తాపత్రయం. మరిఏం చేస్తారో చూడాలి.

## కుటుంబ కలహాలతో హత్యాయత్నం

**కాకినాడ రూరల్/తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో దంపతుల మధ్య తలెత్తిన కుటుంబ కలహాల కారణంగా ఏర్పడ్డ వివాదం చివరకు భార్యపై హత్యాయత్నం ఆపై భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇది. దీంతో వారిద్దరికీ చెందిన కుమారుడు, కుమార్తె అనాధలుగా మిగిలారు. ఈ హృదయ విధారక ఘటన ఒకపక్క కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం డ్రైవర్స్ కాలనీలో చోటు చేసుకోగా మరోపక్క కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ పోలీసు సర్కిల్ కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భార్య డ్రైవర్స్ కాలనీలో హత్యాయత్నానికి గురికాగా భర్త తాళ్లరేవు మండలం పటవల గ్రామ శివారులో ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి సంబంధించి కాకినాడ రూరల్ సర్కిల్ పరిధిలోని ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు, కోరంగి ఎస్సై పి సత్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఘటనలో భార్య చీపురుపల్లి దేవి తీవ్ర గాయాల పాలై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమె భర్త చీపురుపల్లి రాజేష్ (38) ఆత్మహత్యకు పాల్పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కోరంగి ఎస్సై కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి మృతదేహాన్ని తరలించారు. బార్బర్ వృత్తి చేసుకుంటున్న రాజేష్ భార్యాపిల్లలతో కర్ణాటకలో ఉంటున్నాడు. అయితే ఇటీవల దీపావళి సందర్భంగా రాజేష్ స్వగ్రామమైన కాజులూరు మండలం శీల గ్రామానికి వచ్చారు. రాజేష్ భార్య దేవి కాకినాడ రూరల్ మండలం డ్రైవర్స్ కాలనీకి వాళ్ల పుట్టింటికి వెళ్ళగా శుక్రవారం సాయంత్రం వీరిద్దరి మధ్య కుటుంబ కలహాలు ఎక్కువ అవ్వడంతో న్యాయవాది ద్వారా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నించి అనంతరం చాకుతో భార్య దేవిని భర్త రాజేష్ తీవ్రంగా గాయపరిచి వారి ఇద్దరి పిల్లలను తీసుకుని రాజేష్ స్వగ్రామమైన శీల వెళుతూ పటవల గ్రామపంచాయతీ పరిధిలోని మంజేరు రోడ్డు సమీపంలో తనతో పాటు తెచ్చుకున్న పాయిజన్ తీసుకుని, భార్యపై దాడి చేసిన కత్తితో అతను పీక కోసుకుని పిల్లలను అక్కడే వదిలేసి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం కోరంగి ఎస్ఐ పి సత్యనారాయణకు సమాచారం రాగా ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చరికి తరలించారు. దీనిపై కోరింగ ఎస్సై సత్యనారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామపంచాయతీ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ వద్ద హత్యాయత్నానికి గురైన దేవి తీవ్ర గాయాల పాలవడంతో ఆమెను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతుంది. దీనిపై ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు కేసు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగాని ఉందని ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు తెలిపారు.

## జయప్రకాశ్ నారాయణ్‌తో సుంకవల్లి ముఖాముఖి



**దేవరపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** దేవరపల్లి మండలం సంగాయగూడెం గ్రామానికి చెందిన సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు హైదరాబాద్లో లోక్‌సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్‌తో వర్తమాన ప్రపంచ పరిణామాల గురించి, డోనాల్డ్ ట్రంప్ భారత్ పట్ల అనుసరిస్తున్న వైఖరి గురించి, బ్రిక్స్ దేశాలు అమెరికాకు ప్రత్యామ్నాయం కాగలవా? అనే అంశం గురించి ప్రస్థావించారు. సుంకవల్లి ప్రస్తావించిన అంశాలపై డా. జయప్రకాశ్ నారాయణ్ స్పందిస్తూ భారత్- అమెరికాల మధ్య సంబంధాలు ట్రంప్ వైఖరి వలన చెడి పోయే అవకాశాలు లేవని, భారత్ డోనాల్డ్ ట్రంప్ గురించి పట్టించు కోకుండా ఉండడమే మంచిదని, బ్రిక్ దేశాల విషయాన్ని పేర్కొంటూ భారత్ అనవసరమైన అంశాల జోలికి పోకుండా ఎవరితోను సంఘర్షణ పడకుండా ఉండడమే ఉత్తమమని పేర్కొన్నారు. ఐక్యరాజ్య సమితి వైఫల్యంపై సుంకవల్లి సత్తిరాజు అడిగిన ప్రశ్నకు జె. పి సమాధాన మిస్తూ ఐక్యరాజ్య సమితి కొన్ని అంశాల్లో ప్రపంచానికి మేలు చేసిందని, తనకున్న పరిధికి మించి ఐక్యరాజ్య సమితి అన్ని విషయాల్లో జోక్యం చేసుకోలేదని వివరించారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ భారత దేశంలో ఆహార భద్రత సమస్య తలెత్తబోదని,రైతులు డిమాండ్ కు తగ్గ పంటలను పండించాలని, అధిక ఉత్పత్తి రీత్యా వరికి ప్రత్యామ్నాయ పంటలను పండించాలని రైతులకు సూచించారు. సుంకవల్లి సత్తిరాజు వ్రాసిన" అవనికి ఊపిరి అరణ్యమే" అనే సుదీర్ఘ కథనాన్ని పరిశీలించారు. అక్షర శిల్పి అవార్డు గ్రహించిన సుంకవల్లి సత్తిరాజును ఈ సందర్భంగా జె.పి అభినందించారు.

## అభిమానుల అభిమానం మరవలేనిది

**శోభన్ బాబు మనవడు డాక్టర్ సురక్షిత్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అందాలనటుడు నటభూషణ శోభన్ బాబు మనవడు డాక్టర్ సురక్షిత్ శనివారం రాజమహేంద్రవరం విచ్చేసారు. శోభన్ బాబు అభిమానులతో కలిసి డాక్టర్ సురక్షిత్ స్థానిక గోదావరి గట్టుపై ఉన్న వారి తాతయ్య విగ్రహాన్ని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ సురక్షిత్ మాట్లాడుతూ రాజమండ్రిలో గత యాభై సంవత్సరాలుగా తమ అభిమాన నటుడు అయిన శోభన్ బాబుపై ఉన్న అభిమానంతో ఈరోజు నాపై చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించమని ఆ వైద్య శిబిరంలో ఆయన పాల్గొని సేవలందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి గౌరవ అధ్యక్షులు అల్లు బాబి,అధ్యక్షులు కొనగల్ల శ్రీనివాస్ కుమార్, కార్యదర్శి పూడి శ్రీనివాస్, గౌరవ సలహాదారు బళ్ళా శ్రీనివాస్,కే ఆనంద్,సోగ్గాడు ప్రసాద్, దాసరి శ్రీనివాస్, ఆటో ప్రసాద్ తదితర అభిమానులు పాల్గొన్నారు.

## రెడ్ల రామాలయంలో దేవునికి బంగారపు బొట్టు సమర్పణ



**బిక్కవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** బిక్కవోలు మండలంలోని పందలపాక గ్రామంలో ఉన్న రెడ్ల రామాలయానికి వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలచే సమకూర్చిన బంగారపు బొట్టును దేవుడికి సమర్పించే ఈ కార్యక్రమంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సుబ్బిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, వెంకట రామారెడ్డి, రామచంద్ర రెడ్డి, ఆదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, జోగి రెడ్డి, సి.శ్రీనివాస్ రెడ్డి, పి.శ్రీనివాస్ రెడ్డి, జి.శ్రీనివాస్ రెడ్డి, అలాగే పార్టీ శ్రేణులు సత్తి హరిప్రసాద్ రెడ్డి, గొలుగురి అబ్బు, వంక శ్రీను, పాలచర్ల అబ్బు,కిలపర్తి సత్య నారాయణ, గండి వాసు, యాసలపు శ్రీను, పడాల కృష్ణ రెడ్డి, కర్రి సతీష్ కుమార్, రొంగలి వెంకటేశ్వరరావు, అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సఫక్ తక్ర పోటీలకు కెప్టెన్‌గా సందీప్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి సఫక్ తక్ర పోటీల్లో అమలాపురం శ్రీ నంద్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి గోసంగి సందీప్ అద్భుత ప్రతిభ చాటి స్వర్ణ పతకాలు సాధించాడు. అనంతపురం జిల్లా ఉరవకొండలో జరిగిన పోటీల్లో అండర్..14,19 విభాగాల్లో సందీప్ స్వర్ణ పతకాలు సాధించాడు.అంతే కాకుండా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టు కెప్టెన్ గా సందీప్ ఎంపికయ్యాడని పాఠశాల డైరెక్టర్ యెనుముల.కనకదుర్గా విషయం తెలిపారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సందీప్ ను పలువురు అభినందించారు.

# ఎడిటర్ వాయిస్

## వినియోగదారుల హక్కుల ఆవశ్యకత

1987లో ఇండియన్ లీగల్ అథారిటీస్ యాక్ట్ అమలులోకి వచ్చిన రోజు జ్ఞాపకార్థం, ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన భారతదేశం అంతటా జాతీయ న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటారు. 1995లో భారతదేశంలో తొలిసారిగా జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ వేడుక దినోత్సవాన్ని ప్రారంభించింది. సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడింది. చట్టపరమైన అవగాహనను వ్యాప్తి చేయడం, నేర బాధితులకు పరిహారం అందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం దీని ఇతర లక్ష్యాలు. ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం విధానాల ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడంపై కూడా దృష్టి సారిస్తుంది. సమాజంలో ప్రతి వ్యక్తి వినియోగదారుడే. ప్రతిరోజు ఎన్నో వస్తువులు కొంటాం, సేవలు పొందుతుంటాం. మనం పొందేవన్ని మేలుచేసేవిగా వుండాలి. మేలుచేసేవి పొందడం ప్రతి ఒక్కరి హక్కు. అందుకుగాను ప్రభుత్వం వినియోగదారులకు రక్షణను కల్పిస్తుంది. వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల రక్షణ మండళ్ళు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సలహా సంఘాలు. వినియోగదారుల సంరక్షణ కేంద్రాలు తదితర వేదికలు వినియోగ దారునికి విన్నవించు కోవడానికి అందుబాటులో ఉన్నాయి. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు... అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ–కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ– జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# కెఆర్ నారాయణన్ చిరస్మరణీయులు

పాత్రికేయునిగా, అధ్యాపకునిగా, ఉద్యోగిగా, విదేశాల్లో భారత విదేశాంగ శాఖ ప్రతినిధిగా, భారత రాయబారిగా, అత్యుత్తమ దౌత్య వేత్తగా, విదేశాంగశాఖ సెక్రటరీగా, వైస్ ఛాన్సలర్ గా, మూడుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా, కే. అర్. నారాయణ్ అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయాలు.కొచెరిల్ రామన్ నారాయణన్ (కె.ఆర్.నారాయణన్) (1921 ఫిబ్రవరి 4 – 2005 నవంబరు 9) పెరుమథనం, ఉఝవూర్ గ్రామంలో పేద దళిత కుటుంబంలో కొచెరిల్ రామన్ వైద్యర్, పున్నత్తురవీట్టిల్ పాపియమ్మ దంపతులకు జన్మించారు. ఆయన భారతదేశ 10వ రాష్ట్రపతి. నారాయణన్ సెయింట్ జాన్స్ హైస్కూలు కూతట్టుకుళంలో అనంతరం సెయింట్ మేరీ హైస్కూలు, కురవిలంగడ్ లో చదివి మెట్రిక్యులేషన్ (1936?37) పూర్తిచేసారు. ఇంటర్మీడియట్ విద్యను కొట్టయంలోని సి.ఎం.ఎస్ కళాశాలలో (1938?40) పూర్తిచేసారు. నారాయణన్ బి.ఎ (ఆనర్స్), ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఎ డిగ్రీలను ట్రావెన్స్‌కోర్ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం కేరళ విశ్వ విద్యాలయం) నుండి పూర్తిచేసారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ శ్రేణిలో (ట్రావెన్స్‌కోర్ లో డిగ్రీలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడైన మొదటి దళిత విద్యార్థి) ఉత్తీర్ణుడయ్యారు. ఆయన కుటుంబం తీవ్రమైన యిబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఢిల్లీ వెళ్ళి ది హిందూ, ది టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలలో పాత్రికేయుడిగా (1944?45) పని చేసారు. ఎం.మున్షీ ప్రచురిస్తున్న సోషల్ వెల్ఫేర్ వారపత్రికకు లండన్ విలేకరిగా వ్యవహరించారు. పాత్రికేయుడిగా కొంతకాలం పనిచేసిన తర్వాత, ఉపకార వేతనం సహాయంతో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేసారు. నెహ్రూ ప్రభుత్వంలో భారత విదేశాంగ శాఖలో ఉద్యోగిగా నారాయణన్ తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. నారాయణన్ ప్రతిభను గుర్తించిన జవహర్ లాల్ నెహ్రూ ఆయనను రంగూన్ లోని భారత విదేశాంగ శాఖలో భారతదేశ ప్రతినిధిగా నియమించారు. ఆయన జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్, థాయ్‌లాండ్, టర్కీ, చైనా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు దేశాలలో భారత రాయబారిగా పనిచేసారు. అమెరికాలో భారత రాయబారిగా 1980 నుండి 1984 వరకూ నాలుగేళ్ళు పనిచేసారు. ఆయనను దేశంలో అత్యుత్తమ దౌత్యవేత్తగా నెహ్రూ పేర్కొన్నారు. 1949లో భారత విదేశాంగ సర్వీసులో (ఐ.ఎఫ్.ఎస్) నెహ్రూ అభ్యర్థన మేరకు చేరారు. దౌత్యవేత్తగా రంగూన్, టోక్యో, కెనడా , హనోయ్ లలో పనిచేసారు. థాయ్‌లాండ్ (1967?69), టర్కీ (1973?75), చైనా(1976?78) ల భారత అంబాసిడర్ గా



ఉన్నారు. 1954 లో ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ లో బోధించారు. అతను జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్(1970?72) పొందారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సెక్రటరీగా(1976) ఉన్నాడు. 1978 లో పదవీ విరమణ చేసిన తరువాత అతను న్యూఢిల్లీ లోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయానికి వైస్–ఛాన్సలర్ గా 1979 జనవరి 3 నుండి 1980 అక్టోబరు 14 వరకు పనిచేసారు. ఈ అనుభవం తన ప్రజా జీవితానికి పునాదిగా ఆయన అభివర్ణించారు. తరువాత పదవీ విరమణ నుండి తిరిగి వచ్చి ఇందిరా గాంధీ ప్రభుత్వ కాలంలో 1980 నుండి 84 వరకు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో భారత అంబాసిడర్ గా తన సేవలనందించారు. ఇందిరా గాంధీ అభ్యర్థన మేరకు రాజకీయాలలోనికి ప్రవేశించారు. 1984, 1989, 1991 లలో వరుసగా మూడు సార్లు పాలక్కాడ్ (కేరళ) లోని ఒట్ట పాళం నియోజకగర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొంది లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజీవ్ గాంధీ కేబినెట్ లో రాష్ట్ర వ్యవహారాల మంత్రిగా ఉన్నారు. 1985 లో ప్లానింగ్ , 1985–86 మధ్య విదేశీ వ్యవహారాలు, 1986–89 మధ్య సైన్సు అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ పదవులను స్వీకరించారు. 1992 ఆగస్టు 21 న నారాయణన్ భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డారు. అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నారాయణన్ పేరును మొదటి సారిగా జనతాదళ్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, పూర్వపు భారతదేశ ప్రధానమంత్రి వి.పి.సింగ్ ప్రతిపాదించారు. జనతాదళ్ , పార్లమెంటులోని వామపక్ష పార్టీలు ఉమ్మడిగా అతనిని అభ్యర్థిగా ప్రకటించాయి. ఇది తరువాత పి.వి. నరసింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి మద్దతు పొందింది. ఇది ఆయన ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమమైంది. కె.ఆర్. నారాయణన్ 1997 జూలై 17 న భారత రాష్ట్రపతిగా ఎన్నుకయ్యారు. రాష్ట్రపతి ఎన్నికలలో అతనికి 95% ఎలక్టోరల్ కాలేజి ఓట్లు వచ్చాయి. కేంద్రంలో మైనారిటీ ప్రభుత్వం ఉన్న సమయంలో జరిగిన ఏకైక అధ్యక్షుని ఎన్నిక ఇది. ఆయనకు టి. ఎన్. శేషన్ ఏకైక ప్రత్యర్థి అభ్యర్థి. శివసేన తప్ప మిగతా ప్రధాన రాజకీయ పక్షాలన్నీ నారాయణన్‌కు ఈ అధ్యక్ష ఎన్నికలలో మద్దతు నిచ్చాయి. 1998 సార్వత్రిక ఎన్నికలలో నారాయణన్ రాష్ట్రపతి భవన్ సముదాయం లోని ఒక పాఠశాలలో నిర్వహింప బడుతున్న పోలింగు బూత్‌లో సామాన్య ఓటర్లతో కలసి వరుసలో నిలబడి ఓటు వేసి పదవిలో ఉండి ఓటు వేసిన మొదటి రాష్ట్రపతిగా గుర్తింప బడ్డారు. అధ్యక్షునిగా నారాయణన్ తన వివేచనా శక్తులను ఉపయోగించి అతను తీసుకున్న వివిధ నిర్ణయాలు, ఆలోచనను దేశానికి వివరించే ముఖ్యమైన ఆచరణను ప్రవేశపెట్టారు. ఇది అధ్యక్షుడి పనితీరులో పారదర్శకతకు దారితీసింది.నారాయణన్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో వివిధ రాజకీయ పార్టీలలో ఎవరికీ సభలో విశ్వాసం పొందవలసిన స్థితి లేదని వారితో సంప్రదింపుల ద్వారా నిర్ణయించు కున్న తరువాత లోక్ సభను రెండు సార్లు రద్దు చేయ బడింది. అధ్యక్షుడుగా నారాయణన్ ఒక రాష్ట్రంలో రాజ్యాంగంలోని 356 అధికరణ క్రింద రాష్ట్రపతి పాలనను విధించేందుకు కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసును పునఃపరిశీలించమని రెండు సార్లు కోరారు. గుజ్రాల్ ప్రభుత్వం (1997 అక్టోబరు 22) ఉత్తర ప్రదేశ్ లోని కళ్యాణ్‌సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు, వాయ్‌పేయి ప్రభుత్వం (1998 సెప్టెంబరు 25) న బీహార్ లోని రబ్రీదేవి ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు ఈ విధంగా పునః పరిశీలను కోరారు. భారత రాష్ట్రపతిగా పదవీవిరమణ చేసిన తరువాత కె.ఆర్. నారాయణన్ తన భార్య ఉషతో పాటు తన మిగిలిన జీవితాన్ని సెంట్రల్ ఢిల్లీ బంగ్లా (34 పృథ్వీ రోడ్) లో గడిపారు. ముంబై (21 జనవరి 2004) లో వరల్డ్ సోషల్ ఫోరమ్ (డబ్ల్యుఎస్ఎఫ్) “ప్రత్యామ్నాయ ప్రపంచీకరణ ఉద్యమానికి” తన మద్దతును అందించారు. ఆయన సిద్ధ, ఆయుర్వేదం కోసం నవజ్యోతిశ్రీ కరుణాకర గురు పరిశోధనా కేంద్రాన్ని స్థాపించడానికి ఉఝవూరు నుండి పోథెన్‌కోడ్ లోని సంతిగిరి ఆశ్రమానికి వెళ్ళారు. కె.ఆర్.నారాయణన్ 2005 నవంబరు 9 న తన 85వ యేట న్యూఢిల్లీ లో మరణించారు. అతనికి హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం దహన కార్యక్రమాలను సైనిక లాంఛనాలతో చేసారు. ఇది రాజ్‌ఘాట్ కు సమీపంలోని “కర్మ భూమి” లో జరిగింది.

# కృత్రిమ జన్యువు సృష్టికర్త ఖొరానా

పంజాబ్ (ఇప్పుడు పాకిస్తాన్) లో ఓ గ్రామంలోని ఏకైక అక్షరాస్యత కుటుంబంలో జన్మించి, చదవడం, వ్రాయడం తన తండ్రి ద్వారా నేర్చుకుని, నోబెల్ బహుమతి గ్రహీతగా... కృత్రిమ జన్యువును నిర్మించిన మొదటి వ్యక్తిగా ఎదిగాడు హరగోవింద్ ఖొరానా. హరగోవింద్ ఖొరానా (9 జనవరి 1922– 9 నవంబర్ 2011) భారతీయ సంతతికి చెందిన, నోబెల్ బహుమతి పొందిన ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞుడు. 1922 జనవరి 9న అవిభక్త భారత దేశములోని పంజాబ్ రాష్ట్రమునకు చెందిన రాయపూరు అనే గ్రామములో జన్మించాడు (ప్రస్తుతం పాకిస్తాన్లో ఉన్నది). తండ్రి పన్నులు వసూలు చేసే గ్రామ పట్వారి. అయిదుగురి సంతానములో చివరి వాడు. తొలుత తండ్రి శిక్షణలోను, తదుపరి ముల్తాన్ లో చిన్నతనం నుండే సైన్స్ పట్ల ఆకర్షితుడైన హర్ గోవింద్ చెట్టు కింద గుమిగూడిన ముల్తాన్ లోని దయానంద్ ఆర్య విద్యా ఉన్నత పాఠశాల నుండి తన పాఠశాల విద్యను పూర్తి చేశాడు. పంజాబ్ విశ్వ విద్యాలయము, లాహోర్ (ప్రస్తుతం పాకిస్తాన్) 1943 లో బీ.ఎస్సీ 1945లో ఎం.ఎస్సీ పట్టాలు పొందాడు. లివర్ పూల్ విశ్వ విద్యాలయములో 1945 నుండి 1948 వరకు శాస్త్ర పరిశోధనలు చేసి పీ.హెచ్.డీ పట్టా పొందాడు. సేంద్రీయ కెమిస్ట్రీలో డాక్టరేట్ పొందిన తరువాత, ప్రొఫెసర్ వ్లాదిమిర్ ప్రిలాగ్‌తో కలిసి తదుపరి రెండు సంవత్సరములు పని చేయడానికి జూరిచ్ వెళ్లాడు. వ్లాదిమిర్ ఒక గురువుగా వ్యవహ రించాడు, అలా సైన్స్ పట్ల తనకున్న ప్రేమను హరగోవింద్ ఖొరానా మరింత పెంచుకున్నాడు. 1951–52లో విశ్వవిఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయములో మాంస కృత్తులు, న్యూక్లిక్ ఆమ్లములకు సంధించిన పరిశోధన మొదలు పెట్టాడు. 1952లో కెనడా లోని బ్రిటిష్ కొలంబియా (వ్యంకూవర్) విశ్వ విద్యాలములో చేరాడు. అక్కడ అతను తన ఆఔం పరిశోధనను ప్రారంభించాడు. అటు పిమ్మట 1960 లో అమెరికా లోని విస్కాన్సిన్ విశ్వ విద్యాల యములో (మెడిసన్) ఆచార్యు నిగా చేరాడు.1966 లో అమెరికన్ పౌర సత్వం పొందాడు. 1970లో ప్రతిష్ఠాత్మకమైన మశాచుసెట్స్ సాంకేతిక సంస్థలో రసాయన శాస్త్ర ఆచార్యునిగా చేరాడు. 2007లో పదవీ విరమణ చేశాడు. అప్పటి నుండి గౌరవ ఆచార్యునిగా పరిశోధనలు సాగించాడు. జీవ శాస్త్రవేత్తలు ఎప్పటినుండో ఎదుర్కొంటున్న ప్రశ్న.. ప్రయోగశాలలో జీవాన్ని కృత్రిమంగా సృష్టించడం సాధ్యమేనా? ఈ దిశలో వంశ పారంపర్యముగా సంక్రమించు జీవ నిర్మాణానికి దోహదం చేసే “కృత్రిమ జీన్”ను సృష్టించ గలిగాడు. ఈ ఆవిష్కరణ జెనెటిక్ ఇంజనీరింగ్ (ఉవనివబితిఇ ఇనిణతినివవతీతినిణ) అనే నూతన శాస్త్ర అధ్యయనానికి దారి తీసింది. ప్రతి అమినో ఆమ్లపు నిర్మాణ క్రమము మూడు న్యూక్లియోటైడ్ల అమరికతో జన్యువులలో పొందు పరచడి ఉన్నదని ఖొరానా కనుక్కొన్నాడు. వరుసగా ఉన్న కృత్రిమ జీన్ (డీఎన్ఏ ) ముక్కను ప్రయోగ శాలలో మొదటిసారిగా సృష్టించాడు. డీ ఎన్ ఏ ముక్కలను అతికించు డీఎన్ఏ లిగసే అనబడు ఎంజైమును కనుగొన్నాడు. ఈ పరిశోధనల మూలముగా ఆధునిక జీవశాస్త్రములో ఒక విప్లవము వచ్చింది. 1968 లో వైద్య శాస్త్రములో నోబెల్ బహుమతి లభించింది. రాబర్ట్ హోలీ, మార్షల్ నైరెన్‌బర్గ్‌లతో కలిసి అందు కున్నాడు. 1952లో స్విస్ జాతీయురాలైన ఎలిజబెత్



సిబ్లర్ ను వివాహ మాడాడు. వీరికి ముగ్గురు పిల్లలు: జూలియా ఎలిజబెత్, ఎమిలీ యాన్నె మరియూ డేవ్ రాయ్. మెడిసిన్ లో నోబెల్ బహుమతి (1968), గైరిందర్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ అవార్డు,లూయిసా స్థూల హోర్విట్జ్ బహుమతి, ప్రాథమిక మెడికల్ రీసెర్చ్ ఆల్బర్ట్ లస్కెర్ అవార్డు, విల్లార్డ్ గిబ్స్ అవార్డు పద్మ విభూషణ్ అవార్డులను అందుకున్నాడు. ఖొరానా నవంబర్ 9, 2011 న కంకార్డ్, మసాచుసెట్స్ లో 89వ ఏట సహజ మరణము చెందాడు. ప్రతి అమినో ఆమ్లపు నిర్మాణ క్రమము మూడు న్యూక్లియోటైడ్ల అమరికతో జన్యువులలో పొందుపరచడి ఉన్నదని ఖొరానా కనుగొన్నాడు. వరుసగా ఉన్న కృత్రిమ జీన్ (డిఎన్ఏ) ముక్కను ప్రయోగ శాలలో మొదటి సారిగా సృష్టించారు. అలాగే డీఎన్ఏ ముక్కలను అతికించు ‘డిఎన్ఏ లిగసె’ అనబడుఎంజైమును కనుగొన్నారు. ఈ పరిశోధనల మూలముగా ఆధునిక జీవశాస్త్రములో ఒక విప్లవము వచ్చింది. 1968లో ఫిజియాలజీ/మెడిసిన్‌లో కణాల జన్యు సంకేతాన్ని కలిగి ఉన్న న్యూక్లియిక్ ఆమ్లాలలో న్యూక్లియోటైడ్ల క్రమం, కణాల ప్రోటీన్ల సంశ్లేషణను ఎలా నియంత్రిస్తుందో చూపించే పరిశోధన కోసం 1968 ఫిజియాలజీ లేదా మెడిసిన్ కొరకు నోబెల్ బహుమతిని మార్షల్ డబ్ల్యూ. నైరెన్‌బర్గ్ మరియు రాబర్ట్ డబ్ల్యూ హోలీలతో కలిసి ఖోరానా నోబెల్ పురస్కారం పంచుకున్నారు. నోబెల్ బహుమతి పొందిన తరువాత ఒక సందర్భంలో, డాక్టర్ ఖోరానా ఇలా వ్రాశాడు: ‘పేదవాడు అయినప్పటికీ, నా తండ్రి తన పిల్లలకు విద్యను అందించడానికి జీవితాన్ని అంకితమిచ్చాడు. సుమారు 100 మంది నివసించే గ్రామంలో ఏకైక అక్షరాస్యత కుటుంబం మేము.’ అర్ధ శతాబ్దానికి పైగా, డాక్టర్ ఖోరానా – వేలాది మంది విద్యార్థులకు శాస్త్రీయ విద్యను అందించడం ద్వారా, మానవ జ్ఞాన రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా తన తండ్రి వారసత్వాన్ని కొనసాగించాడు.

విశ్వంవాయిస్
VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

ఆదివారం, 09 నవంబర్ 2025
www.viswamvoice.com





మైక్రో లెవెల్ సర్వే నిర్వహించి..

# నిజమైన నష్ట గ్రస్తులను గుర్తించడం జరిగింది : కలెక్టర్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** తుఫాన్ మూలంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతు ను ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీని అందించి ఆదు కుంటుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు శనివారం కొత్తపేట మండలం కొత్తపేట గ్రామంలో తుఫాన్ ప్రభావం తో నేలకొరిగిన వరి అంట అరటి తోటలను ఆయన అధికా రులు ప్రజాప్రతినిధు లతో క్షేత్రస్థాయిలో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన వరి, అరటి పంటలు పాడైన ప్రాంతాలలో పర్యటన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మొంథా తుఫాన్ ప్రభావంతో వరి అరటి తోటలు రైతాంగానికి నష్టం వాటిల్లిందన్నారు వీటిని పరి శీలించేందుకు. మంగళవారం కేంద్ర బృందం రానున్నదని ఆయన తెలిపారు తుఫాన్ ప్రభావంతో తుఫాన్ ధాటికి జిల్లాలోని అనేక మండలాల్లో వరి తడిసిపోయి, పండిన పంట నీటమునిగిందన్నారు. అరటి తోటలు తీవ్రమైన గాలులు వల్ల విరిగి నేలకొరిగి పంటకు నష్టం సంభవించిం దన్నారు జిల్లా వ్యవసాయ ఉద్యాన శాఖ లు అంచనాల నివేది కలు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. మైక్రో లెవెల్ సర్వే నిర్వహించి, నిజమైన నష్ట గ్రస్తులను గుర్తించడం జరిగిందన్నారు కేంద్ర బృందం పర్యటనకు సంబంధించి స్థానికంగా దెబ్బతిన్న పంటల ఛాయా చిత్రాల ఎగ్జిబిషన్ నిర్వహిం చాలని వ్యవసాయ ఉద్యా న అధికారుల ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో పీ శ్రీకర్, తాసిల్దార్ రాంబాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు, జిల్లా ఉద్యాన అధికారి రమణ సహాయ సంచాలకులు వెంకట రామారావు మండల వ్యవసాయ అధికారిని ద్వారకాదేవి మండల ఉద్యాన అధికారి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు యల్లమిల్లి జగన్మోహన్ రాజు తదితరులు పాల్గొ న్నారు.

# తుఫాను సమయంలో అధికారుల పనితీరు ప్రశంసనీయం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల విరుచుకుపడ్డ "మొంథా తుఫాను" సమయంలో జిల్లా పరిపాలన చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని అరికట్టడంలో విశేషంగా కృషి చేసిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం అమలాపురం కలెక్టర్ కార్యాలయం గోదావరి భవన్‌లో జరిగిన జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, మరియు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను సమాచారం అందిన నాటి నుంచే అధికారులు అప్రమత్తంగా ఉండి, గ్రామాలు, తీర ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించడం వంటి చర్యల్లో సమర్థవంతంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలనకు, పోలీసు శాఖకు, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆదాయ శాఖలకు నా అభినందనలు అని అన్నారు. అలాగే, గోదావరి డెల్టా ఆధునికీకరణ పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయ రంగాభివృద్ధి కోసం సాగునీటి మౌలిక సదుపాయాల మెరుగుదల అత్యవసరమని తెలిపారు.. కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై పలు సూచనలు చేశారు. వాటిలో ముఖ్యంగా వాడపల్లి వేంకన్న ఆలయ భద్రతా సిబ్బందిని పెంచాలని సూచించారు. ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ఏర్పాటు కోసం తగిన భూమిని గుర్తించి కేటాయించాలని కోరారు. కొత్తపేటలో డివిజనల్ కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణం కోసం మార్కెట్ యార్డ్ స్థలాన్ని మంజూరు చేయాలని కలెక్టర్‌ను అభ్యర్థించారు. అలాగే జిల్లా సమీక్షా సమావేశాలు ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి వేదికగా నిలవాలని అన్నారు. జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కార్పొరేట్ వ్యక్తులకు

# దారాదత్తం చేయడం తగదు..

కూటమి ప్రభుత్వం పేద ప్రజలపై కపట ప్రేమ చూపిస్తుంది - కోటి సంతకల ప్రజా ఉద్యమంలో ఎమ్మెల్సీ తోట




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పట్టణం రూరల్ మండలంలో పాలతోడు గ్రామ సర్పంచ్ పిల్లా అరవ రాజు ఆధ్వర్యంలోను టౌన్ 18వ వార్డులో యర్రగుంట అయ్యప్ప ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రభుత్వ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పేదలకు ఉపయోగపడే మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడంలో ఉన్న చిత్తశుద్ధి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి లేకపోవడం వల్లే ప్రైవేటీకరణ జపం చేస్తున్నారని తోట త్రిమూర్తులు ఆరోపించారు. ఈ ప్రైవేటీకరణ వల్ల చంద్రబాబు నాయుడు తాబేదారులకు లబ్ధి చేకూర్చి, పేదల చదువు మరియు ఆరోగ్యంపై వెన్నుపోటు పొడవడమేనని తోట గుర్తు చేశారు. ఎనిమిది వేల కోట్ల రూపాయలతో పూర్తి చేయాల్సిన మెడికల్ కాలేజీలను కార్పొరేట్ వ్యక్తులకు దారాదత్తం చేయడం సమంజసం కాదని తోట తీవ్రంగా మండిపడ్డారు. కోవిడ్ వంటి మహమ్మారిని చూసి ప్రజలు భవిష్యత్తులో ఇటువంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కోవాలంటే ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ అవసరమని జగన్మోహన్ రెడ్డి ఈ ఆలోచన చేశారన్నారు. ఈ మెడికల్ కాలేజీల్లో డాక్టర్లు తయారై పేద ప్రజలకు వైద్యం మరింత అందుబాటులో ఉంటుందన్నదే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన అని తోట తెలిపారు. ఈ కాలేజీలను ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేసేందుకు సంతకాల సేకరణ చేపట్టి, ప్రజలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉన్నారని గవర్నర్కు తెలియజేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పట్టణ కన్వీనర్లు పిల్లి శ్రీనివాస్, అడబాల బాబ్జి, పాలతోడు సర్పంచ్ పిల్ల అరవరాజు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి వాసిరెడ్డి అర్జున్, గెద్దం గాంధీ బాబు, కొప్పిరెడ్డి ప్రసాద్, పిల్లా వీరబాబు, తిరుశూల శ్రీను, గ్రంథం సూరిబాబు, తుమ్మ వీరబాబు, ఉండమట్ల ప్రసాద్, కోటేశ్వరరావు, కౌన్సిలర్స్ మెండు బాపిరాజు, జిన్నూరు సాయిబాబు, నియోజకవర్గం కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, వీరమల్లి శ్రీనివాసు, పెంకె గంగాధర్, జొన్నపల్లి సత్తిబాబు, కోళ్ళ శ్రీను, శాఖ సత్తిబాబు, తణుకు అశోక్, బిల్లకుర్తి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.


# స్నేహ స్వచ్ఛంధ సేవా సంస్థ తొలి వార్షికోత్సవం

ప్రతినెల ఆపదలో ఉన్న పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం
పలు రంగాలకు చెందిన సభ్యుల ఉదారతతో నిత్యావసరాల పంపిణీ



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆపదలో ఉన్న వారికి సహాయ పడాలనే చిన్న పాటి తపన తోనే సంస్థను స్థాపించి, తన తోటి వారితో కలిసి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రారంభించినట్లు స్నేహ స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డి.ఆదిలక్ష్మి పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, పసలపూడి గ్రామంలో శనివారం స్నేహ స్వచ్ఛంధ సేవా సంస్థను స్థాపించి సంవత్సర కాలం పూర్తి కావడంతో ప్రథమ వార్షికోత్సవం తో పాటు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత సేవా సంస్థ సభ్యులుగా సహాయం, సహకారాలు అందిస్తున్న సభ్యులకు గౌరవ సన్మాన సత్కారాలు చేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సేవాసంస్థ అధ్యక్షులు ఆదిలక్ష్మి మాట్లాడుతూ కొద్దిపాటి సభ్యులతో సేవా సంస్థను స్థాపించి, సేవా కార్యక్రమాలు ప్రారంభించగా కొద్ది రోజులలోనే మంచి మనసుతో పలువురు చేతులు కలిపారని వారిలో అన్ని రంగాలకు చెందిన వారు ఉండడం సంతోషించ దగ్గ విషయం అన్నారు. ప్రతి నెల తమ కొద్దిపాటి ఆదాయంలో నుండి చిన్న మొత్తాలను సేకరించి ఆ మొత్తం తో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న కుటుంబాలకు పరిశీలించి, రెండు నెలల కు సరిపడా కిరాణా సరుకులను వారికి అందించి సహాయ పడుతున్నట్లు తెలిపారు. గడిచినా సంవత్సరం కాలంలో సుమారు గా 20 కుటుంబాలకు సహాయం చేసామని వివరాలను వెల్లడించారు. ఇది ఒక్కరి కష్టం కాదని, సమిష్టి కృషి తో వేసిన అడుగు అని అన్నారు. కాగా ప్రతీ నెల జరిగించినట్లే ఈ నెల లో కూడా సహాయం చేస్తున్నామని తెలుపుతూ, పసలపూడి గ్రామానికి చెందిన కొలివెల సత్యనారాయణ కూలీ పనులు చేసుకుంటూ తన భార్య భాగ్యవతి, మానసిక వికలాంగు రాలైన కుమార్తెతో కలిసి జీవనం సాగిస్తున్న నేపథ్యంలో కీళ్లవాతం రావడంతో, కాళ్లు సహకరించక ఆరు నెలల నుండి సత్యనారాయణ నడవలేని పరిస్థితి ఏర్పడిందని, మానసిక వికలాంగురాలైన కుమార్తెకు ప్రభుత్వం ద్వారా అందే రూ.6,000 పింఛను తో నే జీవనం సాగిస్తున్న పరిస్థితిని తమ సభ్యులకు వివరించడంతో అంతా కలిసి అందించిన మొత్తంతో ఆ కుటుంబానికి నిత్యావసర వస్తువులను కార్యక్రమంలో అందించారు. అనంతరం తమ సంస్థ సభ్యులతో పాటు పత్రికా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న విలేకరులను సైతం సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తేదేపా సీనియర్ నాయకులు, రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వుండవిల్లి రాంబాబు మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా మరింతమంది స్ఫూర్తి పొంది ఇతరులకు సహాయపడాలని ఆకాంక్షించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసి సంతోషం చేసారు.

# రోగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ ఆశిష్




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రోగాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోగం చిన్నదే కదా అని నిర్లక్ష్యం వహిస్తే భారీ మూల్యం తప్పదని, ముందుగానే వైద్యులను సంప్రదించి రోగాలకు సరైన వైద్యం అందించడం ద్వారా ప్రాణాపాయ స్థితి నుండి బయటపడచ్చని అమలాపురం ఏఎస్ఏ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.శివ ఆశిష్ చెప్పారు. శనివారం అమలాపురం రూరల్ మండలం తాండవ పల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగా రోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ వైద్య శిబిరానికి 180 మంది రోగులు పాల్గొని వైద్యుల ద్వారా ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనరల్, షుగర్ వ్యాధి నిపుణురాలు డాక్టర్ గుండా బత్తుల అంజలి తోపాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న రోగులకు ఏఎస్ఏ హాస్పిటల్ వైద్యులు రోగులకు అవసరమైన మందులు ఉచితంగా అంద చేశారు. అనంతరం తాండపల్లి సర్పంచ్ ఏసుబాబు మాట్లాడుతూ ఏఎస్ఏ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది గ్రామీణ ప్రాంతాలకు వచ్చి అనేక రోగాలతో ఇబ్బందులు పడుతున్న రోగులకు ఉదయం నుండి సాయంత్రం వరకు ఓపిగ్గా కూర్చొని వైద్యం అందించిన వైద్యులకు ఆసుపత్రి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఏ హాస్పిటల్ పిఆర్వో రాయుడు వెంకటేష్, హేమంత్, డిఎంఓ డాక్టర్ జయశ్రీ, ధనలక్ష్మి,విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం ఆదాయం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకములు ద్వారా రూ.1,43,160/- లు అన్న ప్రసాదం విరాళాలుగా రూ.36,600/- లు మొత్తం వెరసి రూ.1,79,760/- ఆదాయం వచ్చినదని దారపురెడ్డి సురేష్ బాబు సహాయకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# మంత్రి అచ్చెన్నను కలిసిన బిజెపి నేతలు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం కూర్మాపురం గ్రామంలో శతాబ్ది భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ, డైరీ డెవలప్మెంట్, మత్స్యశాఖ మంత్రి కె.అచ్చెన్న నాయుడును బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీదేవి, చాట్రాతి జానకి రాంబాబు, భారతీయ జనతా పార్టీ రాయవరం మండలం శాశ్వత ఇంచార్జ్ కోన సత్యనారాయణ, రవీంద్ర బాబులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నకు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

వైభవంగా ఎల్ఐసి ఏజెంట్ల

# కార్తీక దామోదర వన సమారాధన



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఎల్ఐసి ఏజెంట్లు భక్తిశ్రద్ధలతో వన సమారాధన నిర్వహించారు. రావులపాలెం ఎల్ఐసి బ్రాంచ్ పరిధిలోని ఏజెంట్లు శుక్రవారం పెంకులు పాటి గరువు వద్ద గల కాశీ రాజు తోటలో ఏజెంట్ గుత్తుల రామలక్ష్మీనారాయణ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉసిరి చెట్టు వద్ద కార్తీక దామోదరుడికి దామోదర వ్రతం అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు దంపతులు, ఉపాధ్యక్షులు పెరవలి వెంకటేశ్వరరావు దంపతులు, గుత్తుల రామలక్ష్మీనారాయణ దంపతులు, కాళ్లకూరి వీర వెంకట సతీష్, బళ్ళ నరేష్ దంపతులతో రెడ్డి శ్రీహరి బ్రహ్మత్వంలో శాస్త్రవేత్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి ఎల్ఐసి డివిజనల్ సేల్స్ మేనేజర్ ఎన్.ఎస్.ఎస్. శర్మ, స్థానిక ఎల్ఐసి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎం.ఎన్. స్వామి ముఖ్య అతిథులుగా హాజరై వనభోజనాలు స్వీకరించారు. కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించినందుకు పాల్గొన్నవారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# వందేమాతరానికి 150 సంవత్సరాలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఆదిత్య పాఠశాల గొల్లగూడెం విద్యార్థులు వందేమాతర గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన శుభసందర్భంగా వందేమాతర గేయున్ని ఆలపించారు. గేయ అర్థాన్ని కూడా వివరించారు. ఈ సందర్భంగా 150 అంకె ఆకారంలో వచ్చే విధంగా విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన చూపరలను చాలా బాగా ఆకట్టుకుందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడిన ఎమ్మెల్యే వేగుళ్ళ

మండపేటను రాజమహేంద్రవరంలో కలపాలనే ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన వేగుళ్ళ



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట నియోజకవర్గంను రాజమహేంద్రవరం కేంద్రంగా ఉండే తూర్పు గోదావరి జిల్లాలో కలపడంతో ఇక్కడి ప్రజల ఆకాంక్ష నెరవేరినట్లు వైసిపి సీనియర్ నేత, జేఏసీ సభ్యులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి అన్నారు. శనివారం ఎమ్మెల్యే వేగుళ్ళ స్వగృహంలో వేగుళ్ళను కలిసి అభినందించారు. పలువురు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ఇంటికి చేరుకుని ఆయన్ను పూలమాలలు, దుస్సాలవాలతో అభినందనల వెల్లువ కురిపించారు. మండపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వేగుళ్ళ పట్టాభిరామయ్య చౌదరి ఎమ్మెల్యే వేగుళ్ళ నివాసానికి వెళ్ళి ఆయనకు అభినందనలు తెలిపారు. కేవలం వేగుళ్ళ కృషి తోనే ఇది సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం చిరస్థాయిగా నిలిచిపోతుందని పట్టాభి పేర్కొన్నారు. వార్డుల కౌన్సిలర్ లు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే వేగుళ్లకు అభినందనలు తెలిపారు. పూల దండలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. 2 లక్షల మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం, మున్సిపల్ వైస్ చైర్మన్ వేగుళ్ళ నారయ్య బాబు, పిల్లి గణేష్, శేషపల్లి రాజు, సిరంగి ఈశ్వరావు, పలు వార్డుల కౌన్సిలర్‌లు కాసిన కాశీ విశ్వనాథ్, సిరంగు జ్యోతి, గుండు రామ తులసి,బొక్కా సరస్వతి, మాలసాల సీతామహాలక్ష్మి, సవరపు సతీష్, చుండ్రు సుబ్బారావు చౌదరి, చింతలపూడి సత్తిబాబు, యారామటి గంగరాజు, కాళ్ళకూరి శ్రీనివాస్, చిట్టూరి సతీష్, గుండు తాతరాజు, గ్రంధి శ్రీనివాస్, కొవ్వాడా అప్పంనబాబు, సొసైటీ అధ్యక్షులు కుక్కల రామారావు, కూటమి నాయకులు, పార్టీలకు అతీతంగా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రియదర్శినీ బాలవిహార్‌లో

# ఘనంగా వందేమాతరం 150 వసంతాల వేడుకలు




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ బెంగాలీ రచయిత, కవి బంకిం చంద్ర చటోపాధ్యాయ రచన ఆనంద మఠం నవలలో భవానందుడు అనే పాత్ర మహేంద్రుడు అనే పాత్రతో సంభాషణ జరుపుతూ తనలో తాను ఉద్వేగ భరితంగా పాడుకున్న గీతం వందేమాతరం. ఆ గీతమే భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత కీలకమైన పాత్ర వహించింది. ఆ మహోత్కృష్ట ఉద్యమ గీతానికి నవంబర్ 7 నాటికి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా స్థానిక అద్దంకి రాజ్యలక్ష్మమ్మ స్మారక ప్రియదర్శినీ బాలవిహార్ ఇంగ్లీషు మీడియం విద్యా సంస్థలో వివిధ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, దేశభక్తిగీతాలు, వక్తృత్వం, క్విజ్, చిత్రలేఖన పోటీలు జరిగాయి. తొలుత స్కూలు అసెంబ్లీలో పిల్లలందరూ ముక్తకంఠంతో వందేమాతర గీతాన్ని పదాక్షరదోషాలు లేకుండా స్పష్టమైన ఉచ్చారణతో భావరాగయుక్తంగా ఎంతో ఉత్సాహంగా ఎలుగెత్తి పాడారు. కరస్పాండెంట్ అద్దంకి బుద్ధచంద్రదేవ్ వందేమాతరం గీత వైశిష్ట్యాన్ని వివరించారు. అనంతరం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో ఒక ప్రత్యేక వేదికపై మన గౌరవ ప్రధాని నరేంద్ర మోడీజీ వందేమాతరం గురించి చెప్పిన ప్రసంగపాఠాన్ని విన్నారు. వ్యాసరచన పోటీలో పి.ఎన్.ఎస్. పల్లవి, కె.జితేంద్ర సాయి కె.ఎస్.వి.కార్తీక్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వక్తృత్వ పోటీలో ఎం.వి.ఆదిత్య కృష్ణ, జె.ప్రణీత, ఎన్.ఎస్.ఎస్. అభిర్వి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. క్విజ్ పోటీలో కె.యశస్వీ అనురాగ్, బి.నాగ సాయి శ్రావ్య, బి.పూర్ణిమ భూలక్ష్మి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. దేశభక్తి గీతాల పోటీలో కె.యశస్వీ అనురాగ్, బి.లోహిత్ సూర్య రాజ్, డి.సురక్షణ్ బాబు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. చిత్రలేఖనం పోటీలో జి. ఏడుకొండలు, సి.హెచ్.రాంసతీష్ నాయుడు, జి.దిగ్విజయ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య నేతృత్వంలో మేథ్స్ టీచర్ ఇందుభార్గవి, హిందీ పండిట్ సత్యవేణి, బయాలజీ టీచర్ అనూష, ఇవిఎస్ టీచర్ లావణ్య, ఇంగ్లీష్ టీచర్ ధనలక్ష్మి విజేతలకు ప్రశంసాపత్రాలు ఇవ్వడంతో వేడుకలు ముగిసాయని తెలియజేశారు.

# వందేమాతర గీతాలాపనతో మేము సైతం అన్న వాగ్దేవి విద్యార్థులు




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** బంకించంద్ర చటర్జీ వందేమాతరం గేయం రాసి నేటికి 150 సంవత్సరములు అయిన సందర్భంగా, మన ప్రధాని నరేంద్రమోడి దేశ వ్యాప్తంగా ప్రతీచోట పూర్ణ వందే మాతరం గేయాన్ని ఆలపించాలనే ఒక బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా పట్టణ రెవిన్యూ శాఖాధికారిణి కొత్త మాధవి, వారి సిబ్బంది శ్రీ వాగ్దేవి పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులతో కలసి పూర్ణ వందేమాతర గేయ ఆలాపనలో శృతి కలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త మాధవి మాట్లాడుతూ 150 సం .క్రితం ఈ గేయమే మన స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిగా నిలిచి ప్రజలను చైతన్య పరిచిందని, ఈ గేయం నాటి మన నాయకుల ఉద్యమ శంఖారావంగా మలచుకొని స్వాతంత్ర్యాన్ని సాధించారని పేర్కొన్నారు. ఈ గేయం శత్రువుల పాలిట శంఖారావం కాగా వారి కర్కశత్వానికి గాయపడిన మన వారు వందేమాతర గేయంతో సింహగర్జనలు చేసి స్వాతంత్ర్యాన్ని సాధించారు. ఈ విధంగా వందేమాతర గేయం మన స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమికను పోషించింది. అలాంటి గేయం రచించబడి నేటికి 150 సంవత్సరాలు గడవడం ఈ కార్యక్రమంలో మనందరం పాలు పంచుకోవడం నిజంగా మన పూర్వజన్మ సుకృతం అంటూ శ్లాఘించారు. అంతటి గొప్ప గేయాన్ని మనందరం నిత్యం పాడుతూ, ఆ గేయాన్ని స్ఫూర్తిగా తీసుకొని, గేయంలో చెప్పినట్లుగా మన దేశ సౌందర్యాన్ని, చరిత్రని, సంస్కృతిని, ఐక్యతని పెంపొందించడంలో మన వంతు కృషిని చేయాలంటూ విద్యార్థులకు, సమాజానికి తన సందేశాన్ని ఇంతటి చక్కని కార్యక్రమంలో పాల్గొనే అవకాశాన్ని మా పాఠశాలకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని వాగ్దేవి పాఠశాల డైరక్టర్ పరసా భరత్ అన్నారు. విలువైన సందేశంతో తమ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపి నందుకు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీరామ చంద్రమూర్తి, ప్రధానోపాధ్యాయులు పి. సుబ్రహ్మణ్యం, కొత్తా మాధవికి, వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అందించారు.

# నావికుడు లేని నావ ప్రత్తిపాడు జనసేన...!

## నియోజకవర్గం ఇంఛార్జి లేని జనసేన పార్టీ - నాకు ఆ పదవి కావాలంటున్న గొర్లి నాగేశ్వర్రావు - ఇప్పటికే ఆ పదవిపై కన్నేసిన బార్లపూడి క్రాంతి







**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ తాజా పరిస్థితి కాస్తా "నావికుడు లేని నావ" సామెతను తలపిస్తోంది. పార్టీకి నాయకులు, కార్యకర్తలు, బలమైన సామాజిక వర్గం, పార్టీ శ్రేణుల్లో గుండెలా నిండా ఉత్సాహం ఉన్నప్పటికీ పార్టీని ముందుండి నడిపించే అధికారిక నాయకత్వం అనేది ఒకటి లేకుండా పోయింది. ఈ నియోజకవర్గం జనసేన పార్టీ పూర్వపు ఇంఛార్జి వరుపుల తమ్మయ్య బాబును ఆదివారం 10.03.2025న రాష్ట్ర పార్టీ క్రమశిక్షణా సంఘం అధ్యక్షుడు వేములపాటి అజయ్ సస్పెండ్ చేసారు. ఈ స్థానంలో ఇంకా ఎవరినీ నియమించ లేదు. ఫలితంగా తొమ్మిది నెలల కాలంగా ఇంఛార్జి పదవి నేటికీ ఖాళీగానే ఉండి పోయింది. ఐతే పార్టీ కార్యక్రమాల నిర్వహణ మాత్రం యధావిధిగానే కొనసాగుతున్నాయి. ఈ బాధ్యతలను శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ తాత్కాలిక ప్రాతిపదికన చేపడుతూ ఉన్నారు. నియోజకవర్గం ఇంఛార్జి లేనందున పార్టీని నడిపించాలని సూర్య కిరణ్ ను లోపాయికారీగా పార్టీ ఆదేశించినట్టు నియోజకవర్గంలో ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలోనే ఎన్.డి.ఏ. పార్టీ భాగస్వామి, తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొంటున్న అన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకూ కూడా సూర్యకిరణ్ కు కూడా అధికారిక ప్రోటోకాల్ ను పాటిస్తున్నారు. ఈ ప్రోటోకాల్‌ను జనసేన పార్టీలోని మిగతా క్రియాశీలక నేతలకు కూడా పాటించక పోవడం పెద్ద రాజకీయ దుమారంగా మారింది. ప్రోటోకాల్ విస్మృత వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ప్రోటోకాల్‌ను ఎవరికి, ఎందుకు పాటిస్తారో కూడా పార్టీలోని కొంతమందికి తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో మేడిశెట్టి సూర్య కిరణ్ తమకు ప్రోటోకాల్ పాటించడం లేదని, అన్ని కార్యక్రమాల్లో పార్టీ తరపున తానొక్కడే పాల్గొంటున్నారనీ, తమను పిలవడం లేదని, ఒంటెద్దు పోకడలకు పోతున్నారని, ఓ వర్గం సూర్యకిరణ్ తో విభేదించింది. దీంతో నియోజకవర్గం జనజసేన రెండు వర్గాలుగా చీలిపోయింది. పట్టుదలకు పోయిన కొందరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు పార్టీలోని అగ్రశ్రేణి నాయకుల అనుచరులు, వర్గాలుగా స్వీయ ముద్రలను వేసుకుని విడివిడిగా విడివిడిగా సేవా కార్యక్రమాలను నిర్వహించు కుంటున్నారు. పార్టీ కార్యకర్తలు మౌనంగా ఉంటూ ముక్క చెక్కలుగా విడిపోయి నప్పటికి ఒకే పార్టీ గొడుగు కింద కొనసాగుతూనే ఒక వర్గం కార్యక్రమాల్లో మరో వర్గం పాల్గొనడం లేదు. పార్టీ వర్గాలను సమైక్య పరచడంలో సూర్య కిరణ్, జిల్లా పార్టీ పార్టీ అధ్యక్షులు తుమ్మల బాబు తీసుకుంటున్న కాయకల్ప చికిత్స ఏంటో కూడా ఇప్పటికీ బహిర్గతం కావడంలేదు. నియోజకవర్గం ఇంఛార్జి బాధ్యతలను అధికారికంగా ఎవరికీ ఇంకా అప్పగించక పోవడంతో ఆ పదవిని శంఖవరం మండలం కొంతంగి కొత్తూరు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, పాత్రికేయుడు గొర్లి నాగేశ్వర్రావు ఆశిస్తున్నారు. ఈయన పూర్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో తొలుత పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్, తదుపరి వరుపులు సుబ్బారావుతో కలిసి పనిచేసి వారిరువురితో విభేదించి 2024 శాసనసభ ఎన్నికల సందర్భంగా జనసేన పార్టీలోకి చేరారు. తొలుత వరుపుల తమ్మయ్యబాబు, ఆ తర్వాత కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అనుచరుడిగా గుర్తింపు తెచ్చుకున్న గొర్లి నాగేశ్వర్రావు ఎంపి ఆశీస్సులతో ఇప్పటికే కొంతంగి జనసేన పార్టీ అధ్యక్షుడు, విజయవాడ రైల్వే డివిజన్ సంప్రదింపుల కమిటీ సభ్యులు పదవులను చేపట్టి కొనసాగుతూ ఉన్నారు. అంతే కాకుండా మేడిశెట్టి సూర్యకిరణ్ వర్గానికి వ్యతిరేకంగా నియోజకవర్గం వ్యాప్తంగా సొంత వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పవన్ కల్యాణ్, నాగబాబులను అంటిపెట్టుకుని ఉంటూ నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నేతగా కొనసాగుతున్న మేడిశెట్టి సూర్య కిరణ్ తో ఏవిధమైన సంప్రదించకుండానే గొర్లి నాగేశ్వర్రావు కార్యక్రమాలను చేసుకుని పోతున్నారు. తనకు జనసేన పార్టీ నుంచి అనుకూలంగా ఉన్న పూర్వపు తూర్పు గోదావరి జిల్లా టెలీ కమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ (శంఖవరం), జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి నల్లల రామకృష్ణ (నెల్లిపూడి), కాకినాడ జిల్లా పార్లమెంటరీ కమిటి సభ్యులు గౌతు లక్ష్మి, రావూరి వెంకటేశ్వరరావు (ఇద్దరిదీ కత్తిపూడి), ప్రత్తిపాడు నియోజకవర్గం ఐటి కోఆర్డినేటర్ సత్యంశెట్టి రాజేష్ (ఒమ్మంగి), సీనియర్ నాయకులు వేల్పుల నరసింహమూర్తి, పోలం వెంకట రత్నం వంటి ప్రముఖులతో తోపాటు ఈ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న తన వర్గంతో తన సొంత సొమ్ములతో స్వతంత్రంగా స్వతంత్ర వర్గంగా సామాజిక సేవా కార్యక్రమాలను నాగేశ్వర్రావు చేసుకుంటూ పోతున్నారు. ఇదిలా ఉంటే మేడిశెట్టి సూర్యకిరణ్ మాత్రం తనకు నియోజకవర్గం పార్టీ ఇంఛార్జి పదవిని ఆశిస్తూనే దానిని బహిర్గతం చేయకుండా అందుకు తగిన సమయం, అదును కోసం ఎదురు చూస్తూన్నారు. ఈ క్రమంలో తుని ప్రాంతీయ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) పాలకవర్గం ఉపాధ్యక్షుడు, పూర్వపు తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వహణా కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం (కత్తిపూడి), శంఖవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు గౌతు సుభాష్ (కత్తిపూడి), ఉపాధ్యక్షుడు తలపంటి అప్పారావు (నెల్లిపూడి), ఇంకా మిగిలిన ప్రముఖులు, నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న తన వర్గంతో గుంభనంగా కార్యక్రమాలు చేసుకుంటూ పోతూన్నారు. వీరిద్దరి మధ్య వర్గాలు నడుస్తున్నట్టు మీడియా కోడై కూసింది. ఈ నేపథ్యంలో గొర్లి నాగేశ్వర్రావు మాత్రం తనకు నియోజకవర్గం పార్టీ ఇంఛార్జి పదవిని తానూ ఆశిస్తున్నట్టు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే నాగేశ్వర్రావు తన వర్గం, మద్దతుదారులతో కలసి గురువారం రాత్రి కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ను కాకినాడలోని ఆయన కార్యాలయంలో కలిసి తనను ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి బాధ్యతలకు సిఫారసు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే మరోపక్క మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కుమార్తె బార్లపూడి క్రాంతి (రాజమహేంద్రవరం) కూడా ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి పదవిపై కన్నేసి కాచుకుని కూర్చున్నారు. ఏ నియోజకవర్గంలోనో చెప్పలేదు కాదు కానీ ఈమెకు ఎమ్మెల్యే సీటు ఇస్తానని తుని బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈమెకు సీటు వరకూ ఆశీస్సులు ఉన్నాయి. ఐతే ఏడు నెలలుగా నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జిని నియమించకపోడం ప్రస్తుత వర్గపోరుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. పెట్టుబడిదారీ విధానంపై పోరాడ్డానికి, కార్మికుల హక్కుల కోసం ప్రజలను ఏకం చేయడానికి "ప్రపంచ కార్మికులారా ఏకంకండి. పోరాడితే పోయేదేమీ లేదు. బానిస సంకెళ్లు తప్ప!" అని 19వ శతాబ్దంలో కార్ల్ మార్క్స్ ఇచ్చిన పిలుపును ఉటంకిస్తూ "పోరాడితే పోయేదేం లేదు... ఎదవ బానిస సంకెళ్లు తప్ప"... అని జనసేన పార్టీ ఆవిర్భావ సభలో ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పిలుపును ఇచ్చారు. ఇది బాగా వంటబట్టిందో ఏమో... ఈ ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి పదవి కోసం పార్టీలోని ఇద్దరు అంతర్ముఖంగానూ, ఒకరు బహిర్ముఖంగానూ పోరాడుతున్నారు.


# ముద్దాయిల అరెస్ట్ - ఆటోలు మోటారు సైకిళ్ళు స్వాధీనం





**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, అనకాపల్లి మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో జరిగిన 40 వాహన దొంగతనాలు కేసుల్లో నిందితులను అరెస్టు చేసి రూ.48 లక్షల విలువైన 18 ఆటోలు, రూ.12 లక్షల విలువైన 22 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకోవడమైనదని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ వెల్లడించారు. నిందితులు పెమ్మాడి ఆశీర్వాదం(36)తురంగి పెందుర్తి లోవరాజు(31) తూరంగి,కొల్లి దుర్గాప్రసాద్ ఏ కిమ్స్(34) గోలీలపేట, కాకినాడ.,కాల కృష్ణ అర్జున్(42)భావారం, కరప గ్రామం, కనుమూరి గణేష్(44) ముత్తానగర్, జగన్నాధపురం, కాకినాడ.నిందితులు ఇంటి వద్ద పార్క్ చేసిన వాహనాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేసేవారు. హ్యాండిల్ లాక్ వేయని ఆటోలు త్రాడు సహాయంతో ఇంజిన్ వెనుక భాగం నుండి స్టార్ట్ చేసి తీసుకెళ్లేవారు.మోటార్ సైకిళ్లు మారు తాళాలతో తెరచి దొంగిలించేవారు. ప్రధాన నిందితుడు పెమ్మాడి ఆశీర్వాదం పాత నేరస్తుడు. ఇతనిపై గతంలో 3 ఇంటి దొంగతనాల కేసులు ఉన్నాయి. ఇతడు, పెందుర్తి లోవరాజు, కొల్లి దుర్గాప్రసాద్ కిమ్స్ మరియు ఇతరులు కలిసి వివిధ జిల్లాలలో వాహనాలను దొంగలించి, ఇంజిన్ నంబర్, చాసిస్ నంబర్‌లు మార్చి, తక్కువ ధరలకు కాల కృష్ణ, అర్జున్ మరియు కనుమూరి గణేష్ లకు అమ్మేవారు.ఆటో మరియు ద్విచక్ర వాహనదారులు తమ తమ వాహనాలను ఇళ్ళ వద్దకానీ, పార్కింగ్ స్థలాల్లో గాని పార్క్ చేసే సమయములలో విధిగా హండిల్ లాక్ మరియు చైన్ లాక్స్ వేసుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కేసులు చేధించడం లో కీలక పాత్ర వహించిన సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ దేవరాజ్ మనీష్,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ వి.కృష్ణ, పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్, క్రైమ్ ఎస్సై బీ.వినయ్ ప్రతాప్, టౌన్ ఎస్సై వి.మణి కుమార్, మరియు సిబ్బంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు అందరినీ కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌తో పాటుగా కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కెవి సత్యనారాయణ పాల్గొన్నారు.

# పాడైన రోడ్లును నిర్మాణానికి ప్రణాళికలు : ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ అర్బన్ నియోజకవర్గం నందు గుంతలు ఏర్పడిన ప్రధాన రహదారులను త్వరితగతిని నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తుఫాన్లు కారణంగా పాడైన ప్రధాన రహదారులను శనివారం కొండబాబు ఆర్ ఎండ్ బి శాఖా మరియు నగరపాలక సంస్థ అధికారులతో కలిసి వార్ఫ్ రోడ్, చంద్రిక థియేటర్ రోడ్డు, నరసింహారోడ్, ఘాటీ సెంటర్, మున్సిబ్ జంక్షన్, చార్టీస్, బాలయోగి సెంటర్ రోడ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో కొన్ని ప్రధాన రహదారులు తుఫాను మరియు వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి పాడవడం జరిగిందని, పాడైన రోడ్లను వెంటనే నిర్మించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులు పంతాడి రాజు, ఖాన్, కోడా రమణ, సంఘాని నాగూర్, ఆన్సర్, చొక్కా గిరి, సంఘాని గంగాధర్, మేడిశెట్టి చిన్ని, పాలిక నాని, పెదపూడి కుమార్, కామడి దసరధ, రాళ్లపూడి ప్రకాష్, పిర్ల లక్ష్మీ ప్రసన్న, పసగడుగుల శేషగిరిరావు, బూడి ప్రకాష్, గొరుసు దుర్గారావు, బొడ్డు శివాజీ, పాలిపు రాజు, తాడిచర్ల వెంకటేశ్వరరావు, జాన్ వెస్లీ, చింతపల్లి తాతారావు, మూగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

### మూడున్నర ఏళ్ళుగా

# సాయిప్రియ సేవా సమితి అన్నదానం

### 171 వారాలుగా నిరవధికంగా అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సాయిప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం కేంద్రం పిఠాపురం పశువుల సంతలో అన్నదాతలైన రైతులకుగా నిరవధికంగా వారానికి ఒక రోజు చొప్పున శనివారం మధ్యాహ్నం పూట ఆంధ్రా అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గుర్తుగా డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో నిర్వహిస్తున్న అన్నదానం ఈ శనివారంతో 171 వ వారానికి చేరుకుంది. అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అన్న లోకోక్తి అనుసారం దేశానికి వెన్నెముకైన అన్నదాతకు పెట్టెడు అన్నం పెట్టి వారిని ఆదుకుంటే అదే మహా భాగ్యమని భావించిన కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ తలంచారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ స్థానికంగా 2010 లో సాయిప్రియ సేవా సమితిని స్థాపించి, దానికి వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతూ శంఖవరం మండలం కత్తిపూడి కేంద్రంగా సాయిప్రియ సేవా సమితి ద్వారా వివిధ ప్రజాభివృద్ధి, సంక్షేమ, అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను 16 ఏళ్ళుగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం పేరుతో వరుసగా మూడున్నర ఏళ్ళుగా పిఠాపురం పట్టణంలో పశువుల సంత కేంద్రంగా రైతులు, పశువుల బేరగాళ్ళు, మధ్యవర్తులు, స్థానిక వివిధ ఆస్పత్రులకు వచ్చే దూర ప్రాంతాల రోగులకూ ప్రతీ శనివారం మధ్యాహ్నం అన్నదానాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ఈ అన్నదానం ఈ శనివారంతో 171 వ వారానికి చేరుకుంది. దీనిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో నిర్వహిస్తున్నారు. నేటి మధ్యాహ్నం రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రులకు వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 650 మందికి అన్నదానం చేశారు. ఆహార పదార్థాలు వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన కోలా నాని, సఖినాల లచ్చబాబు, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. తమ ఈ సేవలను పిఠాపురం పశువుల సంతకు వచ్చే రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియా సేవా సమితి ప్రధాన కార్యాలయం ఓ ప్రకటనలో కోరింది.

# రూ.1,81,653ల చెక్కును అందించిన ఎంపీ ఉదయ్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ఉద్దండ జగన్నాధపురం గ్రామానికి చెందిన రౌతు గంగరాజుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 1,81,653 ల ఆర్థిక సహాయపు చెక్కును కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్) పంపిణీ చేశారు. జిల్లా కేంద్రం కాకినాడలోని ఎంపీ కార్యాలయంలో లబ్ధిదారునికి ఈ చెక్కును శనివారం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రైల్వే డివిజన్ సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వర్రావు, కాకినాడ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలు గౌతు లక్ష్మి పాల్గొన్నట్టు ఈ మేరకు ఎంపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# పంతం నేతృత్వంలో 5వ కార్తీక వన సమారాధన

### ఉదయం నుండి సాయంత్రం వరకు అనేక కార్యక్రమాలు - అడుగడుగునా సాదర ఆహ్వానం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** నేడు కాకినాడరూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ నేతృత్వంలో కాకినాడరూరల్ మండలం పెనుమర్తి సమీప తోటలో కూటమి నాయకులు, కార్యకర్తలతో భారీ ఎత్తున కార్తీక వనసమారాధన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 30వేల మంది హాజరు కాగలరని నానాజీ స్పష్టం చేశారు. నేటి ఉదయం నుండి సాయంత్రం 4వరకు అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసామన్నారు. ఉదయం అల్పాహారం నుండి మద్యాహ్నం భోజనం ఏర్పాటు చేసామన్నారు. రకరకాల పిండివంటలతో భారీ ఎత్తున భోజన ఏర్పాట్లు చేశామన్నారు. ఎక్కడ చూసినా చక్కటి ఏర్పాట్లు కనిపిస్తున్నాయి. ఏ ఒక్కరికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వచ్చిన ప్రతి ఒక్కరూ ఆహ్లాదంగా కార్యక్రమాన్ని వీక్షించేందుకు చక్కటి ఏర్పాట్లు చేసారు. ఉదయం అల్పాహారం తర్వాత 9గంటలకు శివపూజ జరుగుతుంది. అనతంరం మహిళలకు, పిల్లలకు క్విజ్, సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహిస్తారు. అనంతరం విందు, పరిచయ వేదికలు జరుగుతాయి. లక్కీడ్రా, క్రీలలో విజేలతకు బహుమతీ ప్రధానాలు నిర్వహిస్తారు. అహ్లాదం, సాంస్కృతిక కార్యక్రమాలే కాకుండా అంజు కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు సకుటుంభ సపరివార సమేతంగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నానాజీ ఆకాక్షించారు. ప్రతి కార్యక్రమాన్ని ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు దగ్గరుండి పర్యవేక్షిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బొండా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా

# 400మందికి దుప్పట్లు, విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు పంపిణీ



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం వేళంగి గ్రామం మార్కెట్ సెంటర్‌లో ఉన్న శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ ఆవరణలో శనివారం ట్రస్ట్ ఆఫ్ బోండా వారి 20వఅర్థ సంవత్సర కార్యక్రమం బోండా వంశస్థులు, బొండా ట్రస్ట్ డైరెక్టర్స్ బోండా వీర వెంకట సూర్యనారాయణ మూర్తి లక్ష్మీ కుమారి, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు(జనసేన సీనియర్ నాయకులు) డాక్టర్ బోండా సూర్యారావు అనితారాణి, బోండా రాజ్ కుమార్ హరిణల ఆధ్వర్యంలో దివంగత బోండా పట్టాభి రామయ్య శ్రీమతి కళావతి సంస్మరణర్థం కార్యక్రమం జరిగింది. బోండా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వెంకన్న రావు మాట్లాడుతూ ట్రస్ట్ ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు ట్రస్ట్ ద్వారా చేసినటువంటి సేవా కార్యక్రమాలను సభకు విచ్చేసిన ముఖ్య అతిథులకు, అక్కడ ఉన్నటువంటి ప్రజానీకానికి తెలియజేశారు. జనసేన నాయకులు డాక్టర్ సూర్యరావు మాట్లాడుతూ మా బోండా కుటుంబ వంశస్థులు ఉన్నన్నాళ్ళు బొండా ట్రస్ట్ ద్వారా రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సభ వేదిక మీద ట్రస్ట్ తరపున పెద్దాపురపాడు ఉన్నత పాఠశాలకు ఐదు ఎకరాల భూమిని దానం చేసినటువంటి బిరుద సూర్యనారాయణ రెండవ కుమార్తె కళావతి సంతానాన్ని సన్మానించారు. అలాగే శ్రీ వేములవాడ భీమకవి ఆలయ నిర్మాణ బాధ్యతలు తీసుకున్న బండే తాతాజీ ని సన్మానించారు. నిరుపేద విద్యార్థుల కోసం పట్టాభి రామయ్య కళావతి వారసులు 30 వేల రూపాయలను, బోండా ధనుంజయ్ కుమార్తె కృతి హిమానిక 20 వేల రూపాయలను ట్రస్ట్ కు బహుకరించారు. మరియు పేదవారికి 400 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గొల్లప్రోలు మండల విద్యాధికారి పి.వి.శివ ప్రసాద్, ఎన్సిసి ఆఫీసర్ వివి రమణమూర్తి, వేళంగి జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ త్రిమూర్తులు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు ఇళ్ల ఆదేశ్, జనసేన సీనియర్ నాయకులు శాఖ శ్రీనివాస్, కుంచె సుబ్రమణ్యం, సాధనాల శ్రీనివాసరావు, సుంకర చంటి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# "చేయూత" నిస్వార్థ సేవలు ఆదర్శనీయం

### చేయూత పేరులోనే సహాయం ఉంది



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** సమాజానికి నిస్వార్థంతో సేవలు అందిస్తున్న చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు, సంస్థ నిర్వహకులు రవికుమార్ ఆదర్శ భావాలు ప్రశంసనీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. చేయూత సంస్థ 8వ వార్షికోత్సవ కార్యక్రమం కాకినాడ అంబేద్కర్ భవన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సుభాష్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలను రూపుమాపాలనే ఉద్దేశంతో ఉద్యోగ, ఉపాధ్యాయలుతో కలిసి 8 సంవత్సరాల క్రితం చేయూత ను ప్రారంభించి నేడు అనేక శాఖలుగా విస్తరించి లక్షలాది మందికి సేవలు అందిస్తూ చేయూత అమూల్యమైన సేవలు అందిస్తోంది అన్నారు. దాదాపు 5 వేలకు పైగా సభ్యులతో కొనసాగుతూ 3 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సభ్యులుగా ఉండటం గొప్ప విషయం అన్నారు. నిత్యాన్నదానంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రతిరోజూ రాత్రిపూట ఆదిత్య విద్యాసంస్థల సహకారంతో రోజుకి 350 మందికి పైగా రోగుల సహాయకులకు దాదాపు 1600 రోజులుగా అన్నం పెట్టడం సంతోషకరమన్నారు. అలాగే వీరు స్వంతంగా పిఠాపురం ప్రభుత్వ హాస్పిటల్ వద్ద 225 రోజులుగా గర్భిణీ స్త్రీలకు కడుపునింపుతూ ఆదర్శప్రాయంగా నిలిచారని ప్రశంసించారు. పలు రక్తదాన శిబిరాలు నిర్వహించి నేటికి 34 వేల యూనిట్లు రక్తాన్ని అందించి ఎంతోమంది క్షతగాత్రులను ఆదుకోవడం గొప్ప విషయం అన్నారు. చేయూత సంస్థకు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా భవన నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ చేయూత ఏర్పాటు చేసే రక్తదాన శిబిరాల ద్వారా సేకరించే రక్తంలో ఎక్కువ భాగం తలసేమియా చిన్నారులకే అందించడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చేయూతకు ప్రభుత్వం ద్వారా స్థలం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్థిక భారంతో చదువుకు దూరం కాబోతున్న అనేక మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంతో వారి చదువుకి చేయూత నిస్తోందని, నేటికి 270 మందికి పైగా విద్యార్థుల చేయూత సంస్థ ఆర్థిక సహాయంతో చదువుకొని డాక్టర్స్‌గా, లాయర్లుగా, ఇంజనీర్లు గా అనేక వృత్తులలో స్థిర పడటం పట్ల సంస్థను అభినందించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ వికలాంగులకు ఆర్థిక సహాయం అందించి వాళ్ళు నిలబడేలా షాపులు ఏర్పాటు చేయించడం నేటికి 18 షాపులు, ట్రై సైకిల్స్58, వీల్ చైర్స్42, అందించడం శుభ పరిణామం అన్నారు. అనంతరం మంత్రి సుభాష్ చేతులమీదుగా చేయూత సభ్యులను ఘనంగా సత్కరించారు. మంత్రి సుభాష్ సుమారు రెండున్నర లక్షల రూపాయలు వెచ్చించి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. తొలుత శ్రీయుత సంస్థ నిర్వాహకుడు రవికుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి రమణ,జిల్లా అధ్యక్షులు గుద్దడ రామ్మోహన్, మాజీ అధ్యక్షులు బూరిగ ఆశీర్వాదం, ఆచంట రామారాయుడు, సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సీఎం దాసు, ట్రాన్స్పోర్ట్ విభాగ అధ్యక్షుడు రాజబాబు, ఎన్జీవో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు అశోక్ బాబు, కటకం శెట్టి బాబి, చేయూత సంస్థ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

ఆదివారం, 09 నవంబర్ 2025
www.viswamvoice.com





# మానవతా విలువగల సేవలకు గుర్తింపు..

– మరింత బాధ్యత పెంచింది

– దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ సేవలకు అవార్డు ప్రదానం




**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** సామాజిక సేవా రంగంలో అసాధారణ కృషి చేసి, నిరుపేదల అభ్యుదయానికి అంకితమై సేవలందిస్తున్న "దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్" వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్ ప్రత్తిపాటి నాగరాజునీ విశాఖపట్నం వారి ఆంధ్రప్రదేశ్ ఎన్‌జీఓ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నాగరాజును అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమం శనివారం ఉదయం విశాఖపట్నం స్థానిక బి.వి.కే కాలేజీ ఎదురుగా, పబ్లిక్ లైబ్రరీలో ఘనంగా నిర్వహించారు. మానవతా విలువలతో కూడిన సేవా కార్యక్రమాలు, దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, పేదలకు అన్నదాన కార్యక్రమాలు, విపత్తు సమయాల్లో అందించే సహాయం, పేదల విద్య,ఆరోగ్య పరిరక్షణలో నిరంతర కృషి చేసిన సేవలకు గుర్తింపుగా ప్రత్తిపాటి నాగరాజు అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా అందించారు. ప్రత్తిపాటి నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఈ పురస్కారం నా వ్యక్తిగత గౌరవం కాదు, దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రతి సభ్యుని సేవా స్ఫూర్తికి లభించిన గుర్తింపు ఇది,సమాజ సేవా యజ్ఞం లా చేసి మా సేవలు విస్తరించాలని సంకల్పిస్తున్నాను" అని తెలిపారు. దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్‌కు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదములు తెలియజేస్తున్నాము. దివ్యాంగులు తమ సంస్థను సంప్రదించినట్లయితే 9391089381వారికి ఉచితంగా కృత్రిమ అవయవాలు అందిస్తామని నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేసారు.

దివ్యాంగులపై

# కూటమి నాయకుల తీరు మారాలి

ఎమ్మెల్యే ఇల్లు ముట్టడిస్తాం : ముత్యాల పోసి కుమార్ హెచ్చరిక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దివ్యాంగులపై కూటమి నాయకుల తీరు మారాలి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా పోసి కుమార్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం అరికల రేవు గ్రామానికి చెందిన కొర్ల రాము అనే మహిళ దివ్యాంగురాలుపై ఇటీవల రీ వెరిఫికేషన్ కు వెళ్లి సదరన్ ధృవపత్రం పొంది ఉన్నప్పటికీ తన భర్త కొర్ల వీరబాబుపై ఉన్న కక్షతో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహిళా దివ్యాంగురాలు కొర్ల రాము పింఛను నిలిపి వేసే ఉద్దేశంతో మళ్లీ రీ వెరిఫికేషన్ పంపించాలని. డిఆర్‌డిఏకు లేఖ రాయడం పట్ల దివ్యాంగుల పట్ల కూటమి నాయకులకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఈ పద్ధతి కూటమి నాయకులు వెంటనే మానుకోవాలని. పోసి కుమార్ డిమాండ్ చేశారు. ఇలాగే పలుచోట్ల రీ వెరిఫికేషన్‌కి వెళుతున్న దివ్యాంగులపై కక్షతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులనే నెపంతో సచివాలయ సిబ్బంది సహకారంతో కూటమి నాయకులు డాక్టర్లకు ఫోన్లు చేసి మరి రివెరిఫికేషన్‌లో దివ్యాంగుల పింఛన్లు అనర్హులుగా చేయాలని చెప్పటం, చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. త్వరలోనే దీనిపై రాష్ట్రవ్యాప్త కార్యాచరణకు అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం తరపున రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు సిద్ధంగా ఉంటామని, కొర్ల రాము పింఛన్‌ను విషయంలో ఎటువంటి తప్పిదం జరిగిన ఎమ్మెల్యే ఇల్లు ముట్టడిస్తామని దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ హెచ్చరించారు.

వినేష్ జన్మదిన వేడుకల్లో

# మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్ :** రంగంపేట మండలం వడిశలేరు గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొల్లాటి ఇజ్రాయిల్ తనయుడు కుమారుడు వినేష్ పుట్టినరోజు వేడుకలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన భవిష్యత్తు విజయవంతం గా సాగాలని డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు ఆకాంక్షించారు. అనంతరం వినేష్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేశారు. ఈ సందర్భంగా పేపకాయల రాంబాబు (జడ్పీటీసీ సభ్యులు), పోతుల బుల్లి వీర్రాజు (మాజీ ఎంపీపీ), మావిరెడ్డి రామకృష్ణ (జిల్లా వ్యవసాయ కమిటీ సభ్యులు), నల్లమాటి భీముడు (గ్రామ కన్వీనర్), మద్దిపాటి వీరభద్రరావు (వైయస్ఆర్‌సీపీ సచివాలయ కన్వీనర్), అడపా శ్రీనివాసరావు (పంచాయతీ 11వ వార్డు సభ్యులు), సత్తి సత్తిబాబు (గ్రామ ఉప సర్పంచ్), ఇంద్రి వంశీ, అర్జంగి శ్రీను (నారాయణపురం వైయస్ఆర్‌సీపీ కమిటీ), కొల్లం వెంకటరమణ, వీరబత్తుల చంద్రశేఖర్ (సోషల్ మీడియా సెక్రటరీ), నూకపల్లి రమేష్ (వడిశలేరు గ్రామ అంబేద్కర్ ప్రెసిడెంట్) తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై వేడుకను ఘనంగా నిర్వహించారు.

# బాలుడికి ప్రమాదం... చలించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి

మెరుగైన వైద్యం కోసం ట్రస్టు నుంచి ఆర్థిక సహాయం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనలో తీవ్రంగా గాయపడిన నాలుగేళ్ల బాలుడి పరిస్థితి చూసి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చలించారు. స్థానిక 3వ డివిజన్ రాజేంద్రనగర్‌కు చెందిన బి.యశ్వంత్ అనే నాలుగేళ్ల బాలుడు ఆడుకుంటూ పొరపాటున వేడి నీలల్లో పడ్డారు. దీంతో అతడి శరీరం బొబ్బలెక్కి తీవ్రంగా గాయపడింది. దీంతో అతడి తల్లిదండ్రులు వైద్యం దానవాయిపేటలోని శ్రీ హాస్పటల్కు తీసుకు వెళ్లగా సదరు విషయాన్ని ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆ బాబును పరామర్శించి అతడి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. బాలుడి పరిస్థితి అలాగే ఆర్థికంగా వెనుకబడిన వారిని చూసి చల్లించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. అలాగే ఆ బాలుడి వైద్యం కోసం అయ్యే ఖర్చంతా తామే తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున భరిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఆ బాలుడికి వైద్యం కోసం అయిన రూ.30,000 వైద్య ఖర్చును ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీ మేరకు బాలుడికి ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ఇప్పటికే వేలాది మంది పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, పేదలకు వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. తమ ట్రస్టు తరపున భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను ఇలానే కొనసాగిస్తామన్నారు.

# 12న వైసీపీ నిరసన ర్యాలీలు విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి - మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం
కోటి సంతకాల సేకరణ - నిరసన ర్యాలీ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరణ మాజీ మంత్రి చెల్లిబోయిన



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈనెల 12న రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో "వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం" పేరుతో నిరసన ర్యాలీలు నిర్వహిం చనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం రాజమండ్రి రూరల్ స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ అధ్యక్షతన పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజమండ్రి పార్లమెంట్ పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, గోపాలపురం మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్,రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డి, అనిల్ రెడ్డి,అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (పార్లమెంట్) అద్దంకి ముక్తేశ్వరావు,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొల్లాటి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈనెల 12న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో జరగనున్న నిరసన ర్యాలీ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకునేంతవరకు వైయస్ఆర్ సీపీ నిరంతర పోరాటం కొనసాగిస్తుంది అని స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు డాక్టర్ అయ్యే అవకాశం కల్పించడానికి, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. వాటిలో 7 ఇప్పటికే పూర్తికాగా, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయి. కానీ 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, ఆ నిర్మాణాలను నిలిపివేసి మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న నిర్ణయం చాలా దారుణం. దీని వల్ల పేద విద్యార్థుల కలలు తలకిందులవు తున్నాయి, పేదవాడికి వైద్యం భారం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 12న జరగనున్న నిరసన ర్యాలీల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఆదిత్య విద్యార్థులు సామాజిక ఆధ్యాత్మిక సేవలు అభినందనీయం


జాతీయ సేవా పథకంలో ప్రత్యేక సేవా శిబిరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ సేవా పథకంలో భాగంగా 8వతేదీ నుండి 14వతేదీ వరకూ జరుగుతున్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఉటేసమాజ కేలియే అనే జాతీయ సేవా పథకం గీతం తో ప్రారంభమైన ఈ క్యాంపులలో 49 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన వారు కాగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాజమండ్రి రూరల్ కొంతమూరు,కోలమూరు మండలాలలోనూ, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 49 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు డాక్టర్ బి హెచ్.వి. రమాదేవి ఆధ్వర్యంలో లలితా నగర్ హరిపురం లోని భార్గవ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మరియు కూటమి కుటుంబంతో కలిసి వచ్చి ప్రారంభించడం జరిగింది. ఆదిరెడ్డి శ్రీనివాస్ వాలంటీర్లకు ఎంతో స్ఫూర్తినిచ్చే మాటలు చెబుతూ తాను కూడా విద్యార్థి దశలో అంతే చురుకుగా వ్యవహరించే వాడినని, ముఖ్యంగా మహిళా వాలంటీర్లకు, మహిళా రక్షక టీంను ఏర్పాటు చేస్తాననీ, ఈ వారం రోజులు వీరి ప్రజలలో కలిగించే అవగాహన, చేసే మెడికల్ క్యాంపులు, రక్తదానం వంటివి తనకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తున్నాయని ఇన్ని సంస్థలు స్నప్పటికిని, ఆదిత్య విద్యాసంస్థలు సామాజిక ఆధ్యాత్మిక సేవలలో ముందుంటున్నారని, రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి తనకు గురుతుల్యులని చెప్పారు. కార్యక్రమంలో సిసిసి ఛానల్ అధినేత పంతం కొండలరావు వాలంటీర్లను అభినందించి ప్రతి ఒక్క కార్యక్రమంలోనూ తమకు చేదోడు వాదోడుగా డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు బృందం ఉంటారని చెప్పారు. డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కొండలరావు అన్న తనకు బాల్యం నుండి మంచి స్నేహితుడని ఇద్దరం గంగిరెడ్డి గారి శిష్యులమని తమ ఆత్మీయత అనుబంధాల గురించి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ ఎస్. కె.ఎన్. రెహమాన్ మాట్లాడుతూ తన మహిళా కళాశాల వాలంటీర్లు అన్నింటి ముందు ఉండడం తనకు గర్వకారణం! అని వారికి కావలసిన ఏర్పాట్లు,రక్షణ అన్ని తమ స్వయంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్ మాట్లాడుతూ వాలంటీర్లకు పెట్టే భోజనం గానీ టిఫిన్ గానీ ఇవ్వడంలో ఏమాత్రం రాజీ లేకుండా వారిని కంటికి రెప్పలా చూసుకుంటామని, ఈ జాతీయ సేవా పథకం ద్వారా ప్రత్యేక సేవా శిబిరంలో వాలంటీర్లు వ్యక్తిత్వ వికాస తరగతులు నేర్చుకుంటారని ర్యాలీలు చేస్తారని, అలాగే ఫస్ట్ ఎయిడ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ వంటి ఎన్నో విషయాలను నేర్చుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు. డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ పుట్టిన దగ్గర నుండి తానున్నానని తాను కూడా ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అని వాలంటీర్లకు అనేక జాగ్రత్తలు చెబుతూ స్ఫూర్తినిచ్చారు. ఈరోజు పంచాయతీ ఆఫీస్ నందు గ్రామ కమిటీ అధ్యక్షులు పిన్నమరెడ్డి ఈశ్వరుడు,ఉపాధ్యక్షులు ఉండవల్లి బంగార్రాజు,, సోసైటీ అధ్యక్షులు అడ్డాల శ్రీను,, క్లస్టర్ కో ఇన్చార్జి పాలడుగుల శ్రీనివాస్, గ్రామ కమిటీ సభ్యులు గోకా శ్రీను అంగర చిన్నారావు, ఆర్యాపురం శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణమండపం ఆలయం చైర్మన్, పేరురి అంజి,మళ్లా వెంకట్ రాజు,కెవి శ్రీనివాస్ జనరల్ మేనేజర్ టిడిపి లీడర్, వానపల్లి శ్రీనివాస్, మొండి సత్యనారాయణ, అప్పలరాజు, గోళ్ల కొండబాబు, బిజెపి కృష్ణమాచారి, 37 డివిజన్ నుండి ఉరలకల లోకేష్, ఎమ్మెస్ రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఇలాంటి సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆలోచన రావడం చాలా అభినందనీయం, ఆనందకరమని కళాశాల యాజమాన్యాలు కూడా సహకరించడం గొప్ప విషయమని వారు కీర్తించారు. ఫస్ట్ ఎయిడ్రైనర్ ధర్మారావు గుండెనొప్పి లక్షణాలు కార్డియాటిక్ అరెస్టు అంటే ఏమిటి? గుండె నొప్పి వచ్చినప్పుడు సిఆర్పి ఎలా ఇవ్వాలి? వంటి విషయాలను చెప్పి, వాలంటీర్లకు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలుకొండ సాయి, ఇన్చార్జి రమాదేవి, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ సుధాకర్ పట్నాయక్, కేశవరాజు వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతులమీదుగా కె.ధర్మారావును తదితరులను శాలువా పూలమాలలు వేసి సత్కరించారు.

# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తేజమూర్తుల



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాజమహేంద్రవరం నగరానికి చెందిన జనసేన సీనియర్ నాయకుడు తేజోమూర్తుల నరసింహమూర్తి విజయవాడలోని బ్రాహ్మణ కార్పొరేషన్ సంస్థ భవనంలో శనివారం ఉదయం కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తేజోమూర్తుల మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, జనసేన మంత్రులు నాదెండ్ల మనోహర్ కందుల దుర్గేష్ కు, రాజమండ్రి నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు, తనను రాజకీయంగా మొదటి నుంచి నడిపిస్తూ, బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అక్కున చేర్చుకుని తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన జనసేన మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ మరింత అభివృద్ధి పదంలో నడిపిస్తామంటూ తేజోమూర్తుల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బుచ్చిరాం ప్రసాద్, కార్పొరేషన్‌లో ఇతర డైరెక్టర్స్, సంస్థ ఎండీ దొరబాబు, మేనేజర్ శ్రీనివాస్, కార్పొరేషన్, క్రెడిట్ సొసైటీ అధికారులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు

# టెక్నాలజీతో కేసులను అధిగమించాలి

రోడ్డు ప్రమాదాలను నివారించాలి - కేసుల్లో దర్యాప్తును త్వరితగతిన పూర్తి చెయ్యాలి
నూజివీడు రూరల్ సర్కిల్ ఆఫీస్‌ను వార్షిక తనిఖీల్లో ఐజీ అశోక్ కుమార్





**నూజివీడు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్ వారు నూజివీడు రూరల్ సర్కిల్ ఆఫీస్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా తనిఖీ నిర్వహించారు. ఏలూరు రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) జి.వి.జి.అశోక్ కుమార్ శనివారం ఉదయం ఏలూరు జిల్లాలోని నూజివీడు రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీలు నిర్వహించినారు. ముందుగా ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్‌కి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం వారు సర్కిల్ పరిధిలోని సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఇప్పటి వరకు నూజివీడు రూరల్ సర్కిల్ పరిధిలో నమోదు చేసిన కేసులలో దర్యాప్తు లో ఉన్న కేసుల్లో దర్యాప్తు ను త్వరితగతిన పూర్తి చేయుట కొరకు తగిన సూచనలు మరియు ఆదేశాలు ఇచ్చినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణలో టెక్నాలజీ వినియోగంపై, కేసులు నమోదు, దర్యాప్తులలో సిబ్బందికి దశ దిశ మరియు ఆదేశాలు జారీచేసారు. నేరాల నియంత్రణ ఏలూరు జిల్లా వ్యాప్తంగా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని ఐజీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇది పోలీస్ సిబ్బంది సమష్టి కృషికి నిదర్శనమన్నారు. టెక్నాలజీ వినియోగం ఇటీవల నూజివీడు రూరల్, పట్టణ పరిసర ప్రాంతాల్లో నమోదైన చోరీ కేసుల ఛేదనలో సిబ్బంది చూపిన ప్రతిభను, ముఖ్యంగా టెక్నాలజీ సహాయాన్ని సమర్థవంతంగా వినియోగించిన తీరును ఆయన ప్రశంసించారు. ప్రజల్లో ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దీని ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. కోర్టు మానిటరింగ్ విభాగాలు చేస్తున్న కృషిని మెచ్చుకుంటూ, కేసులలో శిక్షలు పడిన రేటు పెరగడం వ్యవస్థ యొక్క పటిష్టతకు నిదర్శనమని తెలిపారు. ఈ ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఏలూరు రేంజ్ ఐజితో పాటుగా ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్, నూజివీడు డిఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్, సత్య శ్రీనివాస్, టౌన్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వమే పోలవరం నిర్వాసితులను

# మోసం చేసింది..

సగం ప్యాకేజీ మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు
రాష్ట్రపతికి, గవర్నర్‌కు లేఖలు సమర్పిస్తాం
ఆదివాసీ మహాసభ న్యాయసలహాదారు సూర్యనారాయణ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను రాష్ట్ర ప్రభుత్వమే మోసగించడం దారుణమని, సగం ప్యాకేజీ మాత్రమే ఇచ్చి చేతులు దులుపు కునేలా చేస్తున్న వ్యవహారంపై రాష్ట్రపతికి, గవర్నర్‌కు లేఖలు సమర్పిస్తామని ఆదివాసీ మహాసభ న్యాయసలహాదారు అయినాపురపు సూర్యనారాయణ వెల్లడించారు. సగం ఆర్ అండ్ ప్యాకేజీ చెల్లించారనే ఆందోలనతో ఉన్న నిర్వాసితుల ఫిర్యాదులు స్వీకరించేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయాలని డిమాండ్ చేసారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2014 జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వచ్చిన కొత్త భూసేకరణ చట్ట ప్రకారం రూ.6 లక్షల 86 వేలు, ఎస్సీ, ఎస్టీలకు, ఇతర కులస్థులకు రూ.6 లక్షల 36, వేలు చెల్లించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్యాకేజీ పెంచితే ఒక్కొక్క నిర్వాసితుడికి 11 లక్షల 80 వేలు, ఎస్టీలు అటవీ ఉత్పత్తుల కోల్పోతున్నందున పీసా చట్టం ప్రకారం ఒక్కొక్కరికి 2 లక్షలు అదనంగా కలిపి 13 లక్షల 80 వేలు చెల్లించాల్సి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ కులస్థులకు ఆర్థికంగా నష్టం కలిగేలా వ్యవహరించడం కూడా ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం నేరమేనని 2016 సవరణ చట్టంలో ఉందన్నారు. 2018 సవరణ చట్టం ద్వారా సెక్షన్ 18ఎ చేర్చారన్నారు. ఈ సెక్షన్ ప్రకారం ప్రభుత్వ అధికారులపై బాధితులు ఫిర్యాదు చేస్తే విచారణ జరుపకుండానే ఎఫ్.ఐ.ఆర్. నమోదవుతుందని, అధికారులు ఎస్సీ, ఎస్టీలకు చెల్లించే ఆర్థిక విషయాలలో చట్ట ప్రకారం వ్యవహరించాలని లేకుంటే నేరస్థులవుతారని ఆదివాసీ మహాసభ తరపున హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో ఎంఓయు కుదుర్చుకుని పనులు చేపట్టాల్సి వున్నా ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. గిరిజనులు, ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై ఆదివాసీ మహాసభ తరపున పోరాటం సాగిస్తామని స్పష్టం చేసారు. సమావేశంలో మహాసభ నాయకులు మిడియం వెంకటస్వామి, అరగంటి వీరభద్రారెడ్డి, మిడియం వెంకటేష్, గిన్నెపల్లి వెంకటరెడ్డి, సరియం విజయ రత్నకుమార్, జక్కులు పాండవులు, అరగంటి నాగిరెడ్డి, తాళ్లూరి రామిరెడ్డి, న్యాయవాది చిలకమర్తి వెంకటరత్నం పాల్గొన్నారు.

గోదావరి వరద ఉధృతి వల్ల

# శ్రీ గండి పోశమ్మ అమ్మవారి ఆలయం మూసివేత

**దేవిపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి నదిలో వరద నీరు అధికంగా ఉండడం వల్ల అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, గొందూరు గ్రామంలో వేంచేసియున్న స్వయంభూ శ్రీ గండి పోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి చాలా ఉదృతంగా ప్రవహిస్తుంది. శ్రీ అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలు అన్నీ కూడా వరద నీరు, బురదతో నిండి ఉన్నవి.కావున భక్తులకు శ్రీ అమ్మవారి దర్శనములను తాత్కాలికముగా నిలుపుదల చేయడమైనది. తిరిగి మేము భక్తులను శ్రీ అమ్మవారి దర్శనమునకు అనుమతించు తేది ప్రకటించు వరకు ఎవ్వరూ కూడా శ్రీ అమ్మవారి ఆలయం నకు రావద్దు అని మా మనవి. గోదావరి నది అతి వేగంగా ప్రవహిస్తున్నది. గోదావరి నది దగ్గరకు వెళ్ళుట అతి ప్రమాదకరం. ఫోటోలకు గానీ, సెల్ఫీలకు గానీ మరి ఏ ఇతర పనులకు గానీ గోదావరి నది ఒడ్డులకు గానీ, గోదావరి నది దరిదాపులకు గానీ వెళ్ళరాదు అని ఆలయ కార్యనిర్వహణ అధికారి తెలియజేశారు.




# ‘చికిరి చికిరి’ సంచలనం
## 24 గంటల్లోనే ఇండియన్ రికార్డ్స్ బ్రేక్..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ %-% బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం ‘పెద్ది’ ఇప్పటికే మొదటి లుక్, గ్లింప్స్‌తోనే అంచనాలు మించేశాయి. తాజాగా రిలీజ్ అయిన ‘చికిరి చికిరి’ లిరికల్ సాంగ్ మాత్రం అక్షరాలా సంచలనం సృష్టిస్తోంది. శుక్రవారం విడుదలైన ఈ సాంగ్ 24 గంటల్లోనే 46 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యధిక వ్యూస్ అందుకున్న పాటగా కొత్త రికార్డు నెలకొల్పింది. కేవలం 13 గంటల్లోనే 32 మిలియన్ల వ్యూస్ సాధించడం మరో విశేషం. ఈ మాస్ బీట్‌కి సంగీతాన్ని అందించింది ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్. ఆయన స్వరాలతో పాటకు కొత్త లెవెల్ ఎనర్జీ వచ్చింది. మోహిత్ చౌహాన్ గాత్రం, బుచ్చిబాబు సాహిత్యం, రెహమాన్ సంగీతం కలసి ప్రేక్షకులను ఊపేస్తున్నాయి. ‘చికిరి చికిరి’లో రామ్ చరణ్ ఎనర్జీకి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆయన వేసిన మాస్ హుక్ స్టెప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హీరోయిన్ జాన్వీ కపూర్ సోయగాలు, స్టైలిష్ లుక్స్‌తో ఈ పాటకు మరింత అందాన్ని చేర్చాయి. మెగా అభిమానులకే కాకుండా, మ్యూజిక్ లవర్స్‌కి కూడా ఇది ఓ విజువల్ ఫీస్ట్‌గా మారింది. ఈ సాంగ్ విజయంతో ‘పెద్ది’పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను మార్చేశాయంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. మార్చి 27, 2026న ఈ భారీ పాన్ ఇండియా మూవీ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన చికిరి చికిరి పాటను ‘మోహిత్ చౌహన్’ పాడారు. నవంబర్ 7న విడుదలైన ఈ పాటకు ఆడియన్స్ నుంచి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. పక్కా రూరల్ బీట్ తో రహమాన్ అందించిన మ్యూజిక్ కి ఆడియన్స్ తెగ ఫిదా అయ్యారు. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ పాట వైబ్స్ వినిపిస్తున్నాయి. అలాగే, పాటలో రామ్ చరణ్ వేసిన గ్రేస్ ఫుల్ స్టెప్స్, జాన్వీ అందాలు అయితే నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. దీంతో, ఈ పాటను రిపీట్ మోడ్లో వినేస్తున్నారు ఆడియన్స్. అయితే, ఈ నేపథ్యంలోనే సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది చికిరి సాంగ్. పెద్ది సినిమా నుంచి వచ్చిన మొదటిపాటకే ఈ రేంజ్ లో రెస్పాన్స్ రావడం పట్ల పెద్ది మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మెగా ఫ్యాన్స్ కూడా హ్యాపీ ఫీలవుతున్నారు.




# నా ప్రియుడి కోసం తూటాకైనా ఎదురెళ్తా..

సోషల్ మీడియాలో ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా టాక్ చూస్తుంటే రష్మిక మందన్నా ఖాతాలో మరో హిట్టు పడినట్లే కనిపిస్తోంది! మొన్నటివరకు థామా, ఇప్పుడు ది గర్ల్‌ఫ్రెండ్‌తో మంచి జోష్ మీదుంది. వీటన్నింటికన్నాముందు విజయ్ దేవరకొండ తో ఎంగేజ్‌మెంట్ న్యూస్‌తో వార్తల్లోకెక్కింది. తాజాగా ఓ చిట్‌చాట్‌లో తన భాగస్వామికి ఉండాల్సిన లక్షణాల గురించి మాట్లాడింది రష్మిక. ‘నిజాయితీగా చెప్పాలంటే నా భాగస్వామికి నన్ను లోతుగా అర్థం చేసుకునే శక్తి ఉండాలి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచించి అవగాహన చేసుకోగలగాలి. పరిస్థితులను దాటుకుంటూ అన్నింటినీ అర్థం చేసుకుంటే చాలు. మనిషి మంచివాడై ఉండాలి. నాకోసం యుద్ధం చేయడానికి కూడా వెనుకాడనివాడై ఉండాలి. అలాంటి మనిషి కోసం నేను తూటాకైనా ఎదురెళ్తాను’ అని రష్మిక చెప్పుకొచ్చింది. డేటింగ్, పెళ్లి గురించి మాట్లాడుతూ.. యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో డేట్‌కు వెళ్తా.. విజయ్ దేవరకొండను పెళ్లి చేసుకుంటా.. అని చెప్పుకొచ్చింది. రష్మిక- విజయ్ అక్టోబర్‌లో నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనప్పటికీ పరోక్షంగా దానిగురించి మాట్లాడుతూనే ఉన్నారు. వీరి పెళ్లి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఉండనున్నట్లు తెలుస్తోంది. వీళ్లిద్దరూ గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాల్లో జంటగా నటించారు.

# అతిపెద్ద ప్లాట్‌ఫాం.. ఎస్‌ఎస్‌ఎంబీ 29 ఈవెంట్ కోసం జక్కన్న ప్లాన్ అదిరిందంతే..!




గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి మహేశ్ బాబు కలయికలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గ్లోబ్ ట్రోటర్‌గా ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఆఫ్రికన్ అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన పృథ్వీరాజ్ సుకుమారన్ పోస్టర్ వైరల్ అవుతోంది. జక్కన్న టీం ప్రస్తుతం క్లైమాక్స్ షూట్‌లో బిజీగా ఉన్నట్టు సమాచారం. కాగా ఎస్ఎస్ఎంబీ 29 టీం రామోజీఫిలింసిటీలో టైటిల్ లాంచ్ ఈవెంట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈవెంట్‌ను ఇదివరకెన్నడూ లేని విధంగా ప్లాన్ చేస్తోంది రాజమౌళి టీం. ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారట. ఇప్పటిదాకా ఏ సినిమా ఈవెంట్‌కు లేని విధంగా జక్కన్న తొలిసారి ఈ స్థాయిలో గ్రాండ్ ప్లాన్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు ముందే చెప్పినట్టుగా విజువల్ ట్రీట్ ఇవ్వబోతున్నాడని అర్థమవుతోంది. హైదరాబాద్ శివారులోని రామోజీ ఫిలింసిటీలో నవంబర్ 15న సాయంత్రం 6 గంటల నుంచి గ్రాండ్ ఈవెంట్ షురూ కానుంది. ఈవెంట్ నేపథ్యంలో హైదరాబాద్‌లో ల్యాండ్ కూడా అయింది ప్రియాంకా చోప్రా. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# ‘సైకో సిద్ధార్థ’గా నందు.. ఇవేం బూతులు!

టాలీవుడ్ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా ‘సైకో సిద్ధార్థ’.. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి తాజాగా టీజర్ విడుదల చేశారు. దర్శకుడు వరుణ్ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక వంటి వారు నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. తాజాగా విడుదలైన టీజర్‌ను చూస్తుంటే పూర్తిగా యూత్‌ను టార్గెట్ చేసుకుని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా బూతులతోనే టీజర్‌ను నింపేశారు. డిసెంబర్ 12న థియేటర్స్‌లోకి సైకో సిద్ధార్థ రానున్నాడు.




# ఓటీటీలో ‘కె- ర్యాంప్’.. అధికారిక ప్రకటన

టాలీవుడ్ నటుడు కిరణ్ అబ్బవరం నటించిన ‘కె- ర్యాంప్’ ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. దీపావళి పండుగ కానుకగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం అందుకుంది. ఇందులో యుక్తి తరేజా, నరేష్ వీకే, సాయి కుమార్, కామ్నా జెఠ్మలానీ తదితరులు నటించారు. తొలిసారిగా డైరెక్టర్‌గా ఛాన్స్ దక్కించుకున్న జైన్స్ నాని ప్రేక్షకులను మెప్పించాడు. ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని రాజేష్ దండా, శివ బొమ్మకు నిర్మించారు. ‘బుర్రపాడు ఎంటర్‌టైనర్’ అంటూ ‘కె- ర్యాంప్’ పోస్టర్‌ను ఆహా తెలుగు ఒక పోస్టర్ విడుదల చేసింది. నవంబర్ 15న ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ. 50 కోట్ల మార్క్‌ను చేరుకుంది. రాజశేఖర్ నటించిన ఆయుధం సినిమాలోని ‘ఇదేమిటమ్మా మాయ మాయ.. మైకం కమ్మిందా.. ఆ ఇంద్రలోకం నిన్ను నన్ను.. ఏకం కమ్మందా’ అనే సాంగ్‌ను కె ర్యాంప్‌లో రీక్రియేట్ చేసి మెప్పించారు. ఈ ఏడాదిలో షోషల్‌మీడియాను షేక్ చేసేలా చాలామంది రీల్స్ చేశారు. గతేడాది దీపావళికి ‘క’ సినిమాతో హిట్ అందుకున్న కిరణ్ అబ్బవరం... ఈ దీపావళికి ‘కె - ర్యాంప్’తో మరో విజయాన్ని దక్కించుకున్నారు. కుమార్ అబ్బవరం(కిరణ్ అబ్బవరం) రిచ్ కిడ్. ఎంసెంట్ ఫెయిల్ అవ్వడమే కాకుండా రోజు తాగుతూ..చిల్లరగా ప్రవర్తిస్తుంటాడు. కొడుకు మీద ప్రేమతో నాన్న(సాయి కుమార్) ఒక్క మాట కూడా అనలేకపోతాడు. జ్యోతిష్యుడు సలహాతో మెడిసిన్ చదివించేందుకు కొడుకును కేరళకు పంపుతాడు. అక్కడ కూడా ఇలాగే తాగుతూ ఎంజాయ్ చేస్తున్న కుమార్.. తొలి చూపులోనే క్లాస్‌మేట్ మెర్సీ(యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు. మెర్సీ కూడా కుమార్‌ని ఇష్టపడుతుంది. ఇద్దరి ఫ్యామిలీకీ వీరి ప్రేమ విషయం చెప్పి పెళ్లి చేసుకోవాలనుకుంటారు. అదే సమయంలో మెర్సికి అరుదైన వ్యాధి పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ ఉందనే విషయం తెలుస్తుంది. ఆమెకు ఉన్న వ్యాదితో కుమార్‌కు ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి? మెర్సీకి ఆ వ్యాది ఎలా సోకింది? దాని పరిష్కారం కోసం కుమార్ ఏం చేశాడు? ఈ కథలో నరేశ్ పాత్ర ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com